M. Ahmed
News Paper Agent
Abid Road

ANDHRA BHOOMI Phone: Editorial — 74083 Office — 73244
SECUNDERABAD ANDHRA PRADESH

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం** Regd. A-309

ఆంధ్రభూమి చందా రేట్లు

	నెలకు	రోజు	వారం
	రూ.	రూ.	రూ.
సంవత్సరానికి	30.60	90.00	38.00
అర్ధ సంవత్సరానికి	15.30	16.00	20.00
మూడు నెలలకు	7.65	8.50	10.50
ఒక నెలకు	2.55	—	—

కొనండి 10 11 పొందండి జనితా బ్లేడ్లు
బహుమతుల సరకు వున్నంత వరకు

111331

సంపుటి 6 : సంచిక 76 ★ సికిందరాబాద్ 17-12-1965 శుక్రవారం ★ 6 పేజీలు : 7 పైసలు

ప్రస్తుతానికి అదనపు శిస్తు వసూలునకు సుప్రీమ్ కోర్టు అనుమతి

ప్రభుత్వ అప్పీలుపై హైకోర్టు తీర్పును నిలిపివేస్తూ "స్టే" జారీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (పి.టి.ఐ)

కొన్ని తరగతుల భూములపై అదనపు శిస్తు విధించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జారీచేసిన ఉత్తర్వు అమలు కాకుండా నిలిపివేస్తూ సుప్రీమ్ కోర్టు నేడు "స్టే" ఉత్తర్వు జారీచేసింది.

కొన్ని తరగతుల భూములపై అదనపుశిస్తు విధించడానికి వీలు కల్పించే ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు (అదనపుశిస్తు) చెల్లు సవరణ (సవరణ చట్టం) లను సవాలుచేస్తు దాఖలుచేసిన 47 రిట్ పిటిషన్లు హైకోర్టు అనుమతించింది.

హైకోర్టు ఉత్తర్వుపైన, తీర్పుపైన రాష్ట్రప్రభుత్వం సుప్రీమ్‌కోర్టుకు అప్పీలు చేసింది.

అప్పీలు పై తీర్పు చెప్పేలోగా అదనపుశిస్తు వసూలు చేయడానికి కూడా రాష్ట్రప్రభుత్వానికి సుప్రీమ్ కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే ఈ శిస్తుచెల్లించే వారికి ప్రత్యేకంగా రసీదులు ఇవ్వాలని, దానికి సంబంధించిన లెక్కల వివరాలను ప్రత్యేకంగా ఉంచాలనీ సుప్రీమ్‌కోర్టు ఆదేశించింది.

రాష్ట్రప్రభుత్వపు అప్పీలును విచారణకు పెట్టవలసే వరకూ ఇప్పుడు వసూలు చేసే అదనపుశిస్తు మొత్తాన్ని ఇకముందు వసూలుచేసే శిస్తులో సర్దుబాటు చేయాలి. లేదా కోర్టు ఏ విధంగా ఆదేశిస్తే రాష్ట్రప్రభుత్వం ఆ విధంగా చేయాలి.

హైకోర్టులోని తమ న్యాయవాదుల ద్వారా ప్రతివాదులకు రాష్ట్రప్రభుత్వం నోటీసులు చేయడానికి కూడా కోర్టు అనుమతించింది. రెండు తెలుగు పత్రికలలో ఆ నోటీసులను ప్రచురించుకోవడానికి కూడా అనుమతి లభించింది. సుమారు ఆరు వేలమంది ప్రతివాదులు ఉన్నట్టు రాష్ట్రప్రభుత్వం చూపింది.

ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ శ్రీ పి. కె. దఫ్తారీ శ్రీ సి. రామారెడ్డి సుప్రీంకోర్టుకు హాజరైనారు.

వచ్చే ఫిబ్రవరి మొదటివారంలో ఈ అప్పీలు విచారణకు రావచ్చును.

సోమర్ సెట్ మామ్ అస్తమయం

నీస్, డిసెంబర్ 16 రాయిటర్

ప్రఖ్యాత బ్రిటిష్ నవలాకారుడు సోమర్ సెట్ మామ్ నేటి ఉదయం ఇక్కడ కాలధర్మం చెందారు.

తీవ్రంగా అస్వస్థులై స్మారకం తప్పినస్థితిలోఆయనను గత శనివారంనాడు ఇక్కడ ఆంగ్లో — అమెరికన్ హాస్పిటల్‌లో చేర్చారు. మరణానికి కొద్ది ఘడియల

(మిగతా 6 వ పేజీలో)

పెకింగ్‌కు ట్యునీసియా మంత్రి హెచ్చరిక

ట్యూనిస్, డిసెంబర్ 16 (రాయిటర్)

ట్యూనీషియా అధ్యక్షుని పై చైనా దుష్ప్రచారాన్ని మానని పక్షంలో పెకింగ్‌తో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకోవలసి వస్తుందని విదేశాంగ మంత్రి హబీబ్ బోర్గిబా జూనియర్ నేడు హెచ్చరించారు.

విద్యార్థుల సమావేశంలో ప్రసంగించిన సందర్భంలో ఆయన పై విధంగా అన్నారు.

బర్మాపర్యటనకుపూర్వం రాష్ట్రపతితో ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (యు.ఎన్.ఐ)

ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి రంగూన్ పర్యటన సందర్భంలో అలీ బహాదుర్‌కు బయలుదేరడానికిపూర్వం నేడు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌తో సమావేశమైనారు.

బొకారోవద్ద నెలకొల్పనున్న ఉక్కు ఫ్యాక్టరికి శ్రీ [illegible] నిధులు, ఉక్కు శాఖమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి రష్యా రాయబారి బెసెడిక్టోవ్ ఈనెల 18వ తేదీన సమర్పించినప్పటి దృశ్యం

ఇండియా-పాకిస్తాన్ వివాదాల శాంతియుత పరిష్కారానికి కృషి

జాన్సన్-అయూబ్ సంయుక్త ప్రకటనలో వివరణ: తాష్కెంట్ చర్చలు ఫలప్రదం కాగలవని అమెరికా అధ్యక్షుని ఆశాభావం

వాషింగ్టన్, డిసెంబర్ 16 (రాయిటర్)

భారత-పాకిస్తాన్ విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని, అమెరికా అధ్యక్షుడు జాన్సన్, పాకిస్తాన్ నియంత అయూబ్‌ఖాన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

జాన్సన్, అయూబ్‌ఖాన్‌ల సమావేశానంతరం ఉభయ నాయకులు చేసిన సంయుక్త ప్రకటనలో ఇండియా, పాకిస్తాన్ దేశాలు తమ సాధనసంపత్తులను సాంఘిక, ఆర్థిక అభివృద్ధికై వినియోగించాలని అన్నారు.

పాకిస్తాన్ స్వతంత్ర ప్రతిపత్తి ప్రపంచ శాంతికి దోహదమిస్తుందని జాన్సన్ అన్నారు.

ఉభయనాయకులు ఐక్యరాజ్యసమితి సెప్టెంబర్ 20వతేదీ తీర్మానాన్ని యుద్ధ విరమణను బలపరచారు.

ఆగ్నేయ ఆసియాలోని సమస్యలు శాంతియుతంగానే పరిష్కారమవుతాయని ఉభయ నాయకులు ఆశించారు.

అయూబ్‌ఖాన్, పాకిస్తాన్ సందర్శించవలసినదిగా అమెరికా అధ్యక్షుని ఆహ్వానించినట్లు తెలుస్తోంది.

తాష్కెంట్ సమావేశం ఫలించి, కాశ్మీర్ సమస్య పరిష్కారమైతే ఆసియాలోస్థిరమైనశాంతిఏర్పడటానికి అవకాశం కలుగుతుందని జాన్సన్ అభిప్రాయపడ్డారు. తాష్కెంట్ సమావేశం విజయవంతం కావాలని జాన్సన్ ఆశించారు. అందుకు అమెరికా సహాయపడటానికి సిద్ధంగా ఉన్నదని జాన్సన్ చెప్పారు.

వియత్నాంలో శాంతి స్థాపనకు చేతనయినంత వరకు ప్రయత్నిస్తానని అయూబ్‌ఖాన్, అధ్యక్షుడు జాన్సన్‌తో చెప్పినట్లు తెలుస్తోంది.

జాన్సన్-అయూబ్‌ఖాన్‌ల నిన్నటి సంభాషణలలో ఆహారసమస్య, విద్యా విషయాలను గురించి చర్చలు జరిగాయని తెలుస్తోంది.

రిక్త హస్తాలతో అయూబ్ తిరుగు ప్రయాణం

వాషింగ్టన్, డిసెంబర్ 16 (వి.పి)

అమెరికా విజ్ఞాన శాస్త్రవేత్తలను, రోదసీయాత్రికులను అభినందిస్తూ పాక్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడు వాషింగ్టన్ నుండి స్వదేశాభిముఖుడై బయల్దేరారు.

బయల్దేరేముందు ఆయనకు సైనిక లాంఛనాలతో వీడ్కోలు ఇచ్చారు. అమెరికా ఉపాధ్యక్షుడు హుబర్ట్ హెచ్. హంఫ్రీ విమానాశ్రయానికి వచ్చారు.

రెండు రోజులపాటు తాను ప్రెసిడెంట్ జాన్సన్‌తోను, అమెరికా ప్రభుత్వాధికారులతోను జరిపిన చర్చలు ఫలప్రదమైనవనీ, ఉపయుక్తమైనవనీ, కరమైనదని అయూబ్‌ఖాన్ అన్నారు. చర్చలు పరస్పరావగాహనకు తోడ్పడినాయని ఆయన అన్నారు.

కాశ్మీర్ పై అమెరికా సమర్థన విషయంలోగానీ, ఆర్థిక సైనిక సహాయం సత్వర పునః ప్రారంభం గురించి గానీ ప్రెసిడెంట్ జాన్సన్ నుండి ఎటువంటి హామీలు వాగ్దానాలు లభించని స్థితిలో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ స్వదేశానికి

(మిగతా 6 వ పేజీలో)

ప్రధాని శాస్త్రి బర్మా పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (పి. టి. ఐ)

ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి బర్మా విప్లవమండలి అధ్యక్షుడు జనరల్ నెవిన్ మధ్య చర్చలు రంగూన్‌లో ఈ నెల 21, 22 తేదీలలో రెండు సమావేశాలలో జరుగుతాయని నేడు ఇక్కడ ప్రకటించిన, ప్రధాని మూడురోజుల బర్మా పర్యటన కార్యక్రమంవల్ల తెలుస్తోంది.

ప్రధాని ఈ నెల 20వ తేదీ ఉదయం కలకత్తానుండి బయలుదేరిననాడే రంగూన్‌కు చేరుతారు.

విప్లవ మండలి అధ్యక్షుడు జనరల్ నెవిన్‌తో ప్రధాని శాస్త్రి సాయంత్రం 4 గంటలకు సమావేశమౌతారు. భారత ప్రధాని గౌరవార్థం జనరల్ నెవిన్ జరిపే విందులో శ్రీ శాస్త్రి పాల్గొంటారు.

ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి ఈనెల 21న మృత వీరుల స్మారక చిహ్నంవద్ద పుష్పహారం సమర్పిస్తారు. శ్రీ శాస్త్రి, జనరల్ నెవిన్ ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇష్టాగోష్ఠి జరుపుతారు.

సాయంత్రం 4 గంటలకు ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి బర్మా భారతీయులు ఆయన గౌరవార్థం ఏర్పాటు చేసే సన్మాన సభలో పాల్గొంటారు. అటుతరువాత, భారతరాయబారి ఏర్పాటుచేసేవిందుకు హాజరౌతారు.

ప్రధాని డిసెంబర్ 22న మ్వెదగాన్ పగోడాను సందర్శించి విరాళంఇస్తారు. రామకృష్ణమిషన్ సొసైటీని కూడా ప్రధాని సందర్శిస్తారు.

ఈఏడాది రాష్ట్రంలో 31 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి

ఎ.సి. సుబ్బారెడ్డి సూచన

మద్రాస్ డిసెంబర్ 16 యుఎన్ఐ

మామూలుగా ఈ సీజన్‌లో బియ్యం ఉత్పత్తి 46 లక్షలటన్నులుంటుందనీ, ఈ ఏడాది 31 లక్షల టన్నులు మాత్రం ఉత్పత్తి అవుతాయనీ ఆంధ్రప్రదేశ్‌లో అంచనావేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు ఇక్కడ వెల్లడించారు.

మంత్రి శ్రీ సుబ్బారెడ్డి హైదరాబాద్ నుండి తిరువతికి వెళ్లుతూ ఇక్కడికి వచ్చారు. ఇటీవల కురిసిన వర్షాలవల్ల నెల్లూరు, చిత్తూరు, కృష్ణా గోదావరి జిల్లాలలో ధాన్యం పంటలకు లాభం చేకూరిందని, మెట్టపంటలు దెబ్బతిన్నాయని ఆయన అన్నారు.

అయూబ్ వైఖరి మారవచ్చునని ప్రధాని ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (యు.ఎన్.ఐ)

వచ్చే జనవరిలో తాష్కెంట్‌లో తాను ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌ను కలుసుకొనే తప్పటికి పరిస్థితులు బాగుపడవచ్చునని ప్రధానిశాస్త్రి ఆశాభావాన్ని ప్రకటించారు.

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఈ నెల 13న పాక్ నాయకుడు చేసిన ప్రసంగంపైవ్యాఖ్యానిస్తూ తాష్కెంట్ చర్చలలో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ వైఖరిలో కొంత మార్పు కన్పించవచ్చని ప్రధాని అన్నారు.

భారతదేశ ప్రాదేశిక సమగ్రతకు, సార్వభౌమాధికారానికి హామీ ఇస్తే తప్పక పాకిస్తాన్‌తో సత్సంబంధాలు పెట్టుకోవడానికి ఇష్ట పడతాం అని ప్రధాని శాస్త్రి స్పష్ట పరచారు.

రైల్వే ఉద్యోగుల భార్యల కేంద్ర సంస్థ సమర్పించిన లక్షా వెయ్యి రూపాయల చెక్కును స్వీకరిస్తూ మన సరిహద్దులలో చైనా అనుసరిస్తున్న యుద్ధోన్మాద చర్యలు మంచిని సూచించడం లేదని శ్రీ శాస్త్రి అన్నారు.

'జెమిని-6' భూమికి తిరిగి రాక

హోస్టన్, డిసెంబర్ 16 (రాయిటర్)

రోదసీలో "జెమిని-7" నౌకతో నిన్న కలిసిన "జెమిని-6" నౌక నేటి రాత్రి 8 గంటల 59 నిమిషాలకు భూమికి తిరిగింది.

20 డివిజన్లకు పైగా చైనీస్ సైన్యాలు టిబెట్ కు తరలింపు

అహోరాత్రాలు మిలిటరీ సప్లైల రవాణా

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (యు.ఎన్.ఐ)

చైనా టిబెట్ లో 20 డివిజన్ల సైన్యాన్ని ఉంచినట్టు విశ్వసనీయ వార్తలద్వారా తెలుస్తున్నది.

ఇండియా, నేపాల్, సిక్కిమ్, భూటాన్ సరిహద్దు ప్రాంతాలకు 16 డివిజన్ల సైన్యాలను తరలించడం జరిగింది.

గతనెలలో నాలుగు డివిజన్లు టిబెట్ చేరుకున్నాయి.

ప్రతిరోజూ అదనంగా సైన్యాలు వస్తున్నట్టు సూచనలు కనిపిస్తున్నాయి.

సింకియాంగ్-చింగ్‌కై, తెలు కాన్ రాష్ట్రాలగుండా చైనాఅహోరాత్రాలు టిబెట్‌కు మిలిటరీ సప్లైలను చేరవేస్తున్నట్టుకూడా వార్తలు వస్తున్నాయి.

'పైనీర్-6' నౌక ప్రయోగం

కేప్ కెన్నెడీ, డిసెంబర్ 16 (రాయిటర్)

సూర్యుని గురించిన సమాచారాన్ని సేకరించే నిమిత్తం పయనీర్-6 అనే రోదసీ నౌకను అమెరికా నేడు అంతరిక్షంలోకి పంపింది.

ఈ నౌక ఒకసారి సూర్యునిచుట్టు తిరిగి రావడానికి 310 రోజులవుతుంది.

కేంద్ర ఉద్యోగుల ఓవర్ టైమ్ అలవెన్స్‌రేట్లు తగ్గించే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (యు.ఎన్.ఐ)

ప్రభుత్వోద్యోగులకు చెల్లించే ఓవర్ టైమ్ అలవెన్స్‌రేట్లను వదిశాతం తగ్గించాలని ఆర్థిక మంత్రిత్వశాఖ సూచించినట్టు తెలుస్తున్నది.

ఓవర్ టైమ్ అలవెన్స్ పద్దుక్రింద వ్యయం పెరుగుదల దృష్ట్యా ఆర్థిక మంత్రిత్వశాఖ పై సూచన చేసింది.

ఓవర్ టైమ్ పద్దుక్రింద ఈ సంవత్సరంలో మొత్తంఖర్చు సుమారు [illegible] కోటిరూపాయలు ఉంటుందని అంచనా.

అమృతసర్ వద్ద మరొక పాకిస్తానీ విమానం కూల్చివేత

న్యూఢిల్లీ, డిసెంబరు 16 (యుఎన్ఐ)

అమృతసర్ ప్రాంతంలో ఫోటోలు తియడంకోసం భారత సరిహద్దులోనికి చొచ్చుకువచ్చిన పాకిస్తానీ విమానాన్ని మన రక్షణదళం కూల్చివేసింది.

విమానం నడుపుతున్న పైలట్ మరణించాడు. విమానంలోనుండి సాహసాచూట్ సహాయంతో కిందికిదిగిన ఒక మే జరుమాత్రం పట్టుబడ్డాడు.

స్కాట్లాండ్ సీదర్ కిలర్ గ్నాట్ విమానంతో పాక్ విమానాన్ని వెన్నాడి కాల్పులుజరిపి నేలకూల్చివేసాడు.

చాంబ్-బోరియన్ రంగంలో పాకిస్తాన్ విమానాన్ని మొట్టమొదటిసారిగా నేలకూల్చిన ఘనత కీలర్‌కే దక్కింది.

సెప్టెంబరు 23న పోరాటవిరమణ జరిగిన నాటినుండి సరిహద్దుల్లో విరమణ చేసి భారతదేశం తంతంలోకి చొచ్చుకు వచ్చిన పాక్ విమానాలను కూల్చివేయడం ఇది 2వ పర్యాయం.

డిసెంబరు 14న నౌషేరాపై నాలుగు స్టార్ జెట్ విమానాలు తిరిగాయి అదే సమయంలోమరి నాలుగు పాక్ విమానాలుఅఖ్నూర్ సెక్టరులోకి చొచ్చుకువచ్చాయి.

అదేరోజు బర్కీవద్ద భారతీయ జాకిలపై శత్రువిమాన మొదట విహరించింది.

సిగరెట్ కాల్చే మీకు మా ధన్యవాదాలు

నాణ్యత గలదనీ, స్వదేశీ వస్తువనే అభిమానంతోనూ మీరు మా సిగరెట్ కాల్చడం ప్రారంభించారు. ఎంత ఒత్తిడి కలిగినా, ఎందరు నిరుత్సాహపరచినా, గర్వంతోనూ, స్థిర నిశ్చయంతోనూ మా సిగరెట్లునే సదా వాడుతూ వచ్చారు.

కృత్రిమ ప్రచారానికి మీరు వశులు కారేదు. మన దేశంలోనే తయారయి, విదేశాలవని అపోహ కలిగించే సిగరెట్లు, ఖరీదు హెచ్చు అయినంత మాత్రాన శ్రేష్ఠమైనవి కానక్కర్లేదని మీరు గ్రహించారు. అంతే కాదు, మన దేశంలోనే నాణ్యమైన సిగరెట్లు ఉత్పత్తి చేయడానికి గల సాధన సంపత్తి — మనుషులు, ధనం, వస్తు సామగ్రులు మనకు వున్నవని తెలుసుకోగలిగారు. ఈ స్వదేశీ సిగరెట్ల మూలంగా, మనకు ఎంతో ముఖ్యమైన విదేశ మారకం పొదుపు అవుతుందని కూడా మీరు గ్రహించారు.

ఆదర్శప్రాయులైన మీ మీదా, నానాటికి మిమ్ము అనుసరించేవారి మీదా శైశవావస్థలో వున్న స్వదేశీ సిగరెట్ పరిశ్రమ భవిష్యత్తు ఆధారపడుతుంది.

మీకు మరింత బాగా సేవ చేసి, స్వదేశీ పరిశ్రమాభివృద్ధికి తోడ్పడేటందుకు మేము బద్ధకంకణులమై వున్నాము.

గోల్డెన్ టుబాకో కంపెనీ ప్రయివేట్ లి. బొంబాయి-56.

భారత దేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT.61.TEL. Greens' Advtg.

పంచాంగం

శుక్రవారం, డిసెంబర్ 17

స్వస్తిశ్రీ చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర మార్గశిర కృష్ణ దశమి రాత్రి (తెల్లవారు జామున) గం॥3-06 లవరకు తదుపరి ఏకాదశి పూర్తి ఉదయం గం॥ 10-50 నిముల వరకు తర్వాత చిత్త వర్జ్యం సాయంత్రం గం॥ 6-34 నిముల నుండి గం॥ 8-07 నిముల వరకు.

దిన మంతయు సర్వసాధారణముగా శుభము. ఉపయము కొత్త వ్యాపారములను ప్రారంభించుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకు, వ్యాపారపు ఒప్పందములకూ, బంధు మిత్రులనుండి సహాయాపేక్షకూ, స్పెక్యులేషన్‌కూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు క్రీడా రంగం సంబంధ విషయములకూ, బహిరంగ సభలకూ, వ్యాపారపు ఒప్పందములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ శుభము.

వ్యాపార రంగం:- పెండి బంగారములు, స్టాకులు, పెట్లదర హెచ్చును, నూనెలు, నూనె గింజలు, ప్రత్తి, జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్ర భూమి

శుక్రవారం, 17 డిసెంబర్ 65

విశ్వ సాహితీ రంగంలో మహోన్నతుడు మామ్

ఇంగ్లీషు భాష విస్తరిల్లిన ఖండాలలో నేకాక కల్పనా సాహిత్యమనేది కొంచెమో గొప్పో ఉన్న భాషలు గల ప్రతిదేశంలోని సాహిత్య ప్రియులందరికీ సుపరిచితమైన విలియమ్ సోమర్‌సెట్ మామ్ నిర్యాణంతో ప్రపంచ సాహిత్య లోకానికే మాట లతో చెప్పలేని వెలితి ఏదో ఏర్పడింది ఆయనది అకాల మరణం కాదు. వయస్సు 91 సంవత్సరాలు. క్రిందటి శని వారంనాడు పక్షవాతంవచ్చి నిన్న ఉదయం కన్ను మూశారు.

రాజకీయాలే జీవిత సమస్తమూ అనుకుని పైరాన పడుతున్న నేటి సంక్షుభిత ప్రపంచంలో, మామ్ మరణం ప్రపంచ వార్తగా ప్రాముఖ్యం వహించిందంటే ఆ విలక్షణ సాహితీ పరుని ఔన్నత్యం ఎంతటిదో, ప్రపంచ సాహిత్య చరిత్రలో ఆయన ముద్ర ఎంత ప్రగాఢమైనదో వివరించ నక్కర లేదు. ప్రపంచంలోని అక్షరాస్యులందరికీ తెలిసినదే. మన తెలుగునాట కూడా యత్కించిత్ సాహిత్య పిపాస, పఠనాసక్తి ఉన్న ప్రతి వ్యక్తికీ మామ్ పేరుతెలుసు. ఆయన కథానికలు కనీసం ఒకటో రెండో చదవనివ్యక్తి ఉండడం అరుదు. ఒక్క ఆంగ్ల భాషనే కాదు, మొత్తం ప్రపంచ సాహిత్యాన్నే ఆయన సుసంపన్నం చేశారు.

సోమర్‌సెట్ మామ్ ఒక అపురూపవ్యక్తి. లోకోత్తరులైన సాహిత్య సృష్టికర్తల కోవకుచెందినప్పటికీ, తక్కిన వారికీ మామ్ కూ ఉన్న వ్యత్యాసాలు బహుళమైనవి. ఇంకెవరితోనూ మామ్ ను పోల్చలేము

ఆయన మొదటి రచన అరవై సంవత్సరాల క్రితం వెలువడింది. "లిజా ఆఫ్ లాంబెత్" అనే పేరుగల నవల అది. నాటి నుండి యించుమించునిన్న మొన్నటి వరకూ మామ్ కలానికి విశ్రాంతి లేదు. అరవై సంవత్సరాలపాటు అలా నిర్విరామంగా పన్నె తరగని సృజనాత్మక శక్తిని ప్రదర్శించగలిగిన సాహిత్య సృష్టికర్త యీ శతాబ్దంలోనే కాదు. బహుశా వెనుకటి శతాబ్దాలలోకూడా ఎవరూ లేరేమో మరొక పేరు ఉదహరించడం కష్టం.

ఊరికే రచనా వ్యాసంగాన్ని కొనసాగించడ మొక్కటే కాదు; అంత కృషి చేసిన వారు ఎవరైనా ఉంటే ఉండవచ్చును. కాని అరవై సంవత్సరాలపాటు తన లేఖిని అనే మంత్ర శక్తితో ప్రతితరం చదువరులనూ కట్టిపేసిన మరొక రచయిత ప్రపంచ చరిత్రలో ఏడీ?

టాల్‌స్టాయ్, రవీంద్రనాథ్ టాగోర్, బెర్నార్డ్ షా. వంటి సాహిత్య దిగ్దంతుల సంగతేమిటనే ప్రశ్న రావచ్చును. అరవై సంవత్సరాల నిర్విరామ సాహిత్య సృష్టి వారు కూడా చేయలేదు. అదీకాక మరొక వ్యత్యాసం ఉంది. సాహిత్య రంగంలో "ఫ్యాషన్లు", లేదా అభిరుచులంటాము— మారిపోతూంటాయి. ఒకటి రెండు దశాబ్దాలు ఉజ్వలంగా వెలిగి ప్రపంచాన్ని సమ్మోహితం చేసిన రచయిత, ఆ తర్వాత విస్మరింపబడతాడు. అతని రచనలు ఆకర్షణను కోల్పోతాయి. కొత్త తరం వచ్చి కొత్త రచయితలను వెతుక్కుంటుంది.

అలా కాకండా ఆదినుండి అంతం వరకూ, అరవై సంవత్సరాలపాటు అన్ని తరాల చదువరులనూ, అన్ని దేశాల వారినీ ఆకర్షించి ప్రపంచ రచయితగా అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్న ఘనత ఒక మామ్‌కే చెల్లింది. చక్రవర్తులనుండి చప్రాసీల వరకూ, మహారాణుల నుండి టైపిస్టు అమ్మాయిలవరకూ అన్ని వర్గాల, తరాల. అభిరుచుల వ్యక్తులనూ మామ్ రచనలు రంజింపచేశాయి. రచయితగా ఆయన కున్న "గ్లామర్" ఇంక ఏ రచయితకూ లభించ లేదు.

మామ్ రచనలలోని మంత్రశక్తి ఏమిటి?— అంటే ఇదమిత్థంగా చెప్పడం అసాధ్యం. ఆయన ప్రబోధకుడు కాదు. సిద్ధాంతాల ప్రచారకుడు అంతకంటె కాదు. "ఇజాలను" 'పేటినీ ప్రతిపాదించ లేదు.

ఏ రచన చేసినా మామ్ లక్ష్యం ఒకటే: చక్కగా, నాజూకుగా, ఆకర్షణీయంగా ఒక కథ చెప్పడం. అది నవల, కథ, కథానిక, నాటకం, ఏదైనా (ఆయన పద్యాలు వ్రాయలేదు) సరే, హృదయానికి హత్తుకునేట్లు కథ చెప్పడమే ప్రధానంగా పెట్టుకున్నాడు. "కథలు చెప్పడం నా వృత్తి" అని తానే ప్రకటించుకున్నాడు. కథనానికి అడ్డు వచ్చే తాత్విక జిజ్ఞాస, ధర్మాధర్మాల మీమాంస, సిద్ధాంత మర్దనం— మొదలైన వాటి జోలికి అసలు పోలేదు. సాహిత్య ప్రయోజనం పాఠకులను రంజింప చేయడ మొక్కటే అనిఆయన దృఢ విశ్వాసం.

అందుకనే కథా నిర్మాణ శిల్పం పట్ల, వాక్య రచన పట్ల, సూటిగా, సరళంగా, అలంకార రహితంగా భావ వ్యక్తీకరణపట్ల ఆయన తీసుకున్న శ్రద్ధ, సాధించిన విజయం, ఎనలేనివి. ఏ రచనలోనైనా సరే, మొదటి వాక్యం నుండి చివరి వాక్యం వరకూ కథాకథన విన్యాసం అయస్కాంతంవలె పాఠకులను పట్టి నిలుపుతుంది.

వైద్యశాస్త్రంలో పట్టభద్రుడైనాక ఆయన సాహిత్యాన్ని వృత్తిగా పర్వరచుకున్నారు. మానవ స్వభావాన్ని, ప్రవృత్తులను, భావోద్వేగాలను శస్త్రకారుడివలె కోసి నిశితంగా పరిశీలించగలిగే నైపుణ్యం ఆయన కలవడింది. ప్రపంచంలోని అన్ని దేశాలూ ఆయన ఎన్నోసార్లు పర్యటించారు. అన్ని వర్గాల, జాతుల, రంగుల మనుషుల జీవితాన్ని అతి చేరువగా ఉండి పరిశీలించారు. చిత్రవిచిత్ర సంఘటనలలో ప్రేక్షకుడిగా పాల్గొన్నారు. వివిధావస్థలలో మానవ స్వభావాన్ని, ప్రవర్తనను పరిశీలించడమంటే మామ్‌కు ప్రత్యేకమైన ఆసక్తి.

ఐతే—తాను సూత్రం ఎటువంటి ఉద్యోగానికి లోనుగాకండా, తామరాకు మీది నీటిబొట్టువలె ఉండగలిగే పరిణతను మొదటి నుండీ అలవరచుకోవడంవల్ల మామ్ రచనలు "సినికల్"గా ఉంటాయనే విమర్శ ఒకటి ఉన్నది. ఆయనసినిక్ కాడు. "రొమాంటిక్" అంత కంటె కాడు. మామ్ ఒక రకమైన సత్యాన్వేషి. మానవస్వభావంలోని పెలుగునీడలను చిత్రించడమే లక్ష్యంగా పెట్టుకుని రచనలు సాగించాడుగాని, మంచి చెడ్డలపై తీర్పు చెప్పడం తన కనవసరమనుకున్నాడు. అతి సున్నితమైన ఆయన సంస్కార హృదయం అందుకంగీకరించ లేదు.

భారతదేశపు సంస్కృతి—ముఖ్యంగా హిందువుల దార్శనిక సిద్ధాంతాలు ఆయనను కొంతవరకూ ఆకర్షించాయి. అందులో శంకర భగవత్పాదుల వేదాంత దర్శనం గురించి లోతుగా తెలుసుకునే ప్రయత్నం చేశారు. రమణమహర్షి ఆశ్రమానికి వెళ్లి, ఆ తరవాత మహర్షిపై చక్కని వ్యాసం వ్రాశారు.

శిల్పం, చిత్రలేఖనం, సంగీతం, సాహిత్యం—అన్ని లలిత కళల గురించీ లోతైన పరిశీలన జరిపి మౌలికమైన వ్యాసాలు వ్రాశారు. వ్రాసిన ప్రతివాక్యంలోనూ మామ్ సంస్కారహృదయపు గొప్పదనం తొణికిసలాడుతుంది.

ఇరవై యోళ శతాబ్దపు ప్రపంచ సాహిత్యంలో అగ్రగణ్యుడైన ఒక మహాశిల్పి అస్తమించాడు. ఆ వెలితి ఎటువంటిదో ప్రపంచదేశాలలోని సాహిత్య ప్రియులందరికీ తెలుసు.

6 కొత్త కంపెనీలకు అనుమతి

హైదరాబాద్, డిసెంబర్ 16

ఆంధ్రప్రదేశ్‌లో 1966నవంబరులో 25 లక్షల రూపాయల అధికారం పొందిన మూలధనంతోగంగవృశెబుల్స్ లిమిటెడ్ అన్న ఒక పబ్లిక్ కంపెనీ, రూ 22 లక్షలు అధికారం పొందిన మూలధనంగల ఆరు ప్రయివేటు కంపెనీలు రిజిస్టరు అయినాయి అదే నెలలో ఒకకంపెనీ మూసివేయబడింది మరో రెండు కంపెనీలు పనిచేయక పోవడం వల్ల వాటి పేర్లను కంపెనీల రిజిస్టరు నుంచి తొలగించారు ఒక ప్రయివేటు కంపెనీ పబ్లిక్ కంపెనీగా మార్చబడింది.

ఒకకంపెనీ తాలూకు జమాఖర్చుల పట్టికను దాఖలు చేయవల్సిందిగా న్యాయస్థానం యిచ్చిన ఉత్తర్వును పాటించనందుకు ఆ కంపెనీపై న్యాయస్థానంలో ప్రాసిక్యూషన్ దాఖలు చేయడం జరిగింది. రెండు కంపెనీల తాలూకు డైరెక్టర్లులిక్విడేటర్ల పైన్యాయస్థానంలో దాఖలు చేసిన కేసుల విషయంలో తీర్పులు వచ్చాయి. ఈ కంపెనీలకు మొత్తం 1శేశే రూపాయలు జరిమానా విధించబడింది.

రాజకీయ పర్యావలోకనం

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం: రష్యా వైఖరి

సంవత్సరం 28వ తేదీ ఆదివారం "పంచకలో "ప్రవ్దా" పత్రిక సంపాదకీయ సుదీర్ఘ వ్యాసాన్ని ప్రకటించింది. అందులో, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సోషలిజం కొనసాగించే చరిత్రాత్మక పోరాటం, మానవజాతి నెదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారాన్ని నిర్ణయిస్తుంది.

ఈనాటి విప్లవ శక్తులైన మూడు శక్తులు—ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ, జాతీయ విమోచనోద్యమము, పెట్టుబడిదారి దేశాలలో కార్మికవర్గ పోరాటము—ప్రతిదీ కూడా, తన సమస్యలను తన స్వంతపద్ధతులలోనూ, తన స్వంత సాధనాల ద్వారాను పరిష్కరిస్తాయి. కాని, వాటన్నిటికీ ఉమ్మడి శత్రువు ఒకటుంది. అదే సామ్రాజ్యవాదము, అని "ప్రవ్దా" పేర్కొంది. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో ఏభాగంలో విజయం సాధింపబడినా అది మొత్తం విప్లవ పోరాటరంగాని కంతకూ విజయం అవుతుంది. "ఇది, అన్ని విప్లవ శక్తులమధ్య సంయుక్త కార్యాచరణకు, పరస్పర సహాయ సహకారాలకు పునాది ఏర్పరుస్తుంది.

"ప్రవ్దా" ఇంకా ఇలా రాసింది. "అన్ని సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తుల మధ్య నుండే సంయుక్త కార్యాచరణే, యుద్ధానికీ, అభివృద్ధి నిరోధక తత్వానికీ వలస వాదానికీ సామ్రాజ్యవాదానికీ వ్యతిరేకంగా, శాంతికీ ప్రజాస్వామ్యానికీ జాతీయ స్వాతంత్ర్యానికీ సోషలిజానికీ అంతిమ విజయాన్ని చేకూర్చి పెడుతుంది".

ప్రపంచంలోని కమ్యూనిస్టులందరి మధ్య ఐక్యతను పటిష్టం చేయడంకోసం, కమ్యూనిస్టు పార్టీలు, కార్మిక పార్టీలు పట్టువిడుపుకుండా, టపికతో కృషి చేస్తూనే వుంటాయి అని "ప్రవ్దా" రాసింది.

సోదర పార్టీలు 1957, 1960 మాస్కో సమావేశాలలో అంగీకరించి, సంయుక్తంగా ఆమోదించిన ప్రకటన, వివరణ ఏప్రాతిపదికపై వారి మధ్య సహకారం వివిధ రూపాలలో విజయవంతంగా అభివృద్ధి కాగలదో తెలియజేస్తున్నాము.

ఆ ప్రకటన, వివరణలోనున్న భావాల ప్రాతిపదికపైనే, శాంతికోసమూ, జాతీయ స్వాతంత్ర్యంకోసమూ, ప్రజాస్వామ్యంకోసమూ, సోషలిజంకోసమూ జరిగే ప్రజా పోరాటాలకొన్ని ముఖ్యమైన కొత్త విజయాలను సాధించింది.

"అయినప్పటికీ, మన విప్లవ పోరాటాన్ని ఇంకా ఎక్కువ అభివృద్ధి చేయడానికి వేడున్న అద్భుతమైన అవకాశాలను మనం పూర్తిగా వినియోగించుకోలేదని అంగీకరించాలి. కమ్యూనిస్టు ఉద్యమంలో తలఎత్తిన విభేదాలు, విప్లవశక్తుల సంయుక్త కార్యాచరణను చాలా బలహీనపర్చాయి."

మాస్కో సమావేశాలు, కమ్యూనిస్టు ఉద్యమాన్ని గురించి రూపొందించిన సామాన్య విధానాన్ని, సోదర పార్టీలలో అధికభాగం గట్టిగా అనుసరించాయి; అని "ప్రవ్దా" రాసింది, కొన్ని పార్టీలు, కమ్యూనిస్టుల ఉమ్మడి వేదికకు భిన్నమైన దృక్పథాన్ని తీసుకుంటున్నాయి.

భేదాభిప్రాయాలున్నప్పటికీ కూడ కమ్యూనిస్టు ఉద్యమ శ్రేణులను, యావత్తు విమోచనోద్యమ శ్రేణులను సమీకరించాలని మార్క్సిస్టు - లెనినిస్టు పార్టీలలో అధికభాగం కోరుతున్నాయని "ప్రవ్దా" రాసింది. ఈ దృక్పథం, ప్రపంచ విప్లవశక్తుల ప్రధాన ప్రయోజనాలకు ఉమ్మడిశత్రువుకు వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రయోజనాలకూ అనుగుణంగా వుంది. వివిధ దేశాలకు చెందిన కమ్యూనిస్టుల మధ్య పరస్పర అవగాహన మరింత ఎక్కువ అవడానికి కూడా అది తోడ్పడుతుంది."

సోదర పార్టీలలో అత్యధిక భాగం చేసిన నిర్ణయాలలోనూ, వారి కార్యాచరణలలోనూ, మాస్కోలో జరిగిన సమావేశ సభ ప్రకటించిన ప్రధాన లోనూ, యీ దృక్పథమే వెల్లడి అవుతోంది.

లాటిన్ అమెరికాలోని సోదర పార్టీల ప్రతినిధులుజరిపినసమావేశమూ పశ్చిమ యూరపియన్ కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు బ్రస్సెల్స్‌లో జరిపిన సమావేశమూ ప్రహాలో జరిగిన కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ 7వ మహాసభ యొక్క 30వ వార్షికోత్సవ సందర్భంలో దాదాపు 40 పార్టీల ప్రతినిధులు పరస్పరం తెలియజేసుకున్న అభిప్రాయాలూ చాలా ప్రముఖ్యంగల పని "ప్రవ్దా" రాసింది. "ఈ సమావేశాలన్నీ కూడ పూర్తి భావంతోనే జరిగాయి. వాటివాటి ప్రత్యేక సమస్యలను గురించి చర్చించడంలో 1957 1960లో జరిగిన అంతర్జాతీయ కమ్యూనిస్టు గోష్ఠులలో రూపొందించబడిన సూత్రాలను పూర్తిగా ధృవపర్చాయి.

కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన చిక్కులను పరిష్కరించడానికి సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ, ఇతర మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీలతో కలిపి పనిచేయడానికి శక్తివంచన లేకుండా పాడు పడుతుంది.

"చైనా, సోవియట్ యూనియన్‌ల మధ్య, ఆ రెండుదేశాల పార్టీల మధ్య సంబంధాలను మామూలు స్థితికి తీసుకురావడంకోసం, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ, దాని కేంద్ర సంఘము తమకు చేతనైనదంతా చేశాయి. ఇంకా చేస్తున్నాయి. అత్యంత ముఖ్యమైన సమస్యలపై కలసి పనిచేద్దాము రమ్మని, మన 'రెండు దేశాల' మధ్యనున్న సంబంధాలను మెరుగుపర్చుకుందామని, వివాదాస్పదమైన సమస్యలను పరిష్కరించుకుందామని, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం, నిరుడు, చైనా నాయకులకు పదేపదే ప్రతిపాదించింది. "తన సృజనాత్మక శక్తులన్నీ అన్ని విప్లవ శక్తుల ఐక్యతకోసం తన తహతహను ప్రదర్శిస్తూ మా పార్టీ ఒక సంవత్సరానికి పైగా బహిరంగ వాదోపవాదాలకు దిగకుండా వుంది. చెప్పడానికి ఏమీలేక ఇలా వూరుకోలేదు. బహిరంగ వాదోపవాదాలకు దిగకుండా వుండటంలో సోవియట్ కమ్యూనిస్ట్ పార్టీ కేంద్ర సంఘం, అంతర్జాతీయ కమ్యూనిస్ట్ ఉద్యమంయొక్క సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంయొక్క ప్రధాన ప్రయోజనాలనే దృష్టిలో పెట్టుకుంది. సామ్రాజ్యవాద శక్తులు అంతకంతకు ఎక్కువ విజృంభించుచున్న సమయంలో కమ్యూనిస్ట్ శ్రేణుల మధ్య విభేదాలను ఎక్కువచేయడం, బహిరంగ వాదోపవాదాలను రెచ్చగొట్టడం అనేవి, మన వర్గ శత్రువుకు అవకాశం యిచ్చినట్లవుతాయి. ఆవర్గశత్రువు, జాతీయ విమోచనోద్యమంపై దెబ్బతీయడానికి వాటినుపయోగించుకుంటాడు".

"దురదృష్టవశాత్తూ సోవియట్ కమ్యూనిస్ట్‌పార్టీకి, ఇతర మార్క్సిస్ట్-లెనినిస్ట్ పార్టీలకూ, చైనా కమ్యూనిస్ట్ పార్టీ నాయకులకుండి, కమ్యూనిస్టుల ఐక్యకార్యాచరణను వారు కోరుతున్నట్టు క్రియాత్మకమైన సమాధానం ఏదీ రాలేదు అని "ప్రవ్దా" పత్రిక పేర్కొంది.

ఆ పత్రిక ఇంకా యిలా రాసింది; "ఐక్యకార్యాచరణ అనే దానిని ఒకరిపై బలవంతాన రుద్దలేమనే మాట నిజమే కాని ప్రతి కమ్యూనిస్ట్ పార్టీ యొక్క ప్రధాన పోషిస్ట్ దేశంయొక్క ప్రయోజనాలు ఒకటే పోషిజం కోసం జరిగే పోరాట ప్రయోజనాలను మాటలలో గాక క్రియలో నెరవేర్చాలనుకున్న పార్టీలకూడ మహత్తర కమ్యూనిస్ట్ సైనిక నివహంలో వేరు వేరు దళాలమధ్య ఎంతతీవ్రమైన భేదాభిప్రాయాలున్నప్పటికీ ఉమ్మడిశత్రువుకు వ్యతిరేకంగా జరిగే పోరాటం లో సంయుక్త కార్యాచరణను నిరాకరించడం తమను బలహీనపరుస్తుందనిగుర్తించకుండా వుండలేరు."

ఐక్య కార్యాచరణనుభంగపర్చాలనే విధానంమొత్తం అంతర్జాతీయ కమ్యూనిస్ట్ ఉద్యమానికి జాతీయవిమోచనోద్యమానికి హానికరమని ఆ ప్రతిక పేర్కొంది అది పెట్టుబడిగారి దేశాలలోని సోదర పార్టీల కార్యకలాపాలకు కూడ నష్టకలుగజేస్తుంది అంతర్జాతీయ ప్రజాస్వామిక సంస్థలకు గొప్ప హాని చేస్తుంది వివిధ దేశాల ప్రజలు కొనసాగించే విముక్తి పోరాటాన్ని, అన్ని సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులను సంఘటిత పర్చే పనిని చిక్కులలో పడవేస్తుంది.

"ప్రవ్దా" ఇంకా యిలా రాసింది: "చీలికలు తీసుకువచ్చే యీ విధానం, సామ్రాజ్యవాద దురాక్రమణదారులకు వ్యతిరేకంగా సాగే సాయుధ పోరాటంలో ప్రథమ శ్రేణిలోవున్న వియత్‌నామ్ వర్కర్స్‌పార్టీ, లాంటి సోదర పార్టీలకు, వియత్‌నామ్ ప్రజలలాంటి ప్రజలకు ప్రత్యేకించి ఎక్కువ హానికలిగిస్తుంది. సామ్రాజ్యవాద వ్యతిరేక సాయుధ పోరాటంలోవారు ప్రథమ శ్రేణిలో వున్నారు గనుక, వారికి ఐక్యసోషలిస్టు శిబిరపు సహాయం ఐక్య ప్రపంచ కమ్యూనిస్ట్ ఉద్యమంయొక్క సహాయం ప్రత్యేకించి అవసరం."

సోషలిస్ట్ దేశాలలో అధికారంలో వున్న పార్టీలు, సంయుక్త కార్యాచరణను నిరాకరిస్తే అది ప్రత్యేకించి ప్రమాదకరం."

"సామ్రాజ్యవాద శక్తులు తమ కార్యకలాపాలను ఎక్కువ చేస్తున్న సమయంలో సోషలిస్ట్ దేశాల మధ్యనున్న ఐక్యతను బలహీనపర్చడమంటే, విప్లవ సంఘటనను శాశ్వతాని బలహీనపర్చుకున్నట్టే అవుతుంది. శాంతికీ, ప్రజాస్వామ్యానికి, సోషలిజానికి శత్రువులైన వారిని, శాశ్వతాని ప్రోత్సహిస్తున్నట్టే అవుతుంది."

రాజకీయంగానూ, నిర్మాణాత్మకంగానూ చీలికలు తీసుకువచ్చే విధానం కమ్యూనిస్ట్ ఉద్యమాన్ని చీల్చే విధానం ఐక్యకార్యాచరణకావాలనేమార్క్సిస్ట్ లెనినిస్ట్ పార్టీల స్పష్టమైన దృక్పథానికి వ్యతిరేకమైనది. ఈ విధానాన్ని అనుసరిస్తామనే ప్రకటనతోపాటు, సోవియట్ యూనియన్‌పై వచ్చే కమ్యూనిస్ట్ వ్యతిరేక ప్రచారమనదగినవిధంగా, తీవ్రమైన దాడులు ప్రారంభమయాయి

సోవియట్ ప్రభుత్వం పెట్టుబడిదారీ విధానాన్ని తిరిగి తెచ్చిపెడుతోంది అని సామ్రాజ్యవాద సిద్ధాంతకర్తలు చేసే అద్భుత కల్పనతోకూడిన అభాండాలను వల్లించడం, కమ్యూనిస్టులు చేయతగిన పనే అని భావించే వారి చర్యలు. సామ్రాజ్యవాద ప్రచారానికి ఒకానుక ఒక మాతన సమాజాన్ని, సోషలిస్ట్ సమాజాన్ని, కమ్యూనిస్ట్ సమాజాన్ని నిర్మించే చారిత్రక కర్తవ్యాన్ని నెరవేర్చుతున్న ప్రధానశక్తులతో, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక

(మిగతా రేవ పేజీలో)

పదుస్సన్న చరిత్ర

అమెరికన్ ప్రభుత్వం దృష్టిలో ఆగ్నేయ ఆసియా అంతటిలోనూ తమ పెత్తనాన్ని నెలకొల్పుకోడానికి వియత్‌నామ్ అనుకూలైన స్థావరం. ఈ లక్ష్యంతోనే హిందూమహాసముద్రంలో నున్న దీవులలో కొత్త స్థావరాలను నెలకొల్పడంకోసం అమెరికన్లు ప్రయత్నిస్తున్నారు ఈ సందర్భంలో డైగోగార్షియా పేరు ఎక్కువగా పేర్కొనబడుతోంది. హిందూమహాసముద్రపు మధ్యలోనున్న యీ చిన్న దీవికోరల ఆకర్షణీయమైన లక్షణం ఏమిటంటే అది అర్ధచంద్రాకారంలో వుంటుంది. దాని పొడవు 18 మైళ్లు, వెడల్పు 4 మైళ్లు. బ్రిటిష్ అబ్జర్వర్ పత్రిక అభిప్రాయంలో అది ఆదర్శ పాత్రయైన హార్బరు అవుతుంది.

ఒక వెయ్యిమంది జనాభాగల యీ దీవి రెండవ ప్రపంచయుద్ధంలో బ్రిటిష్ అమెరికన్ సైన్యాలకు మజిలీ కేంద్రంగా ఉపయోగపడింది. యుద్ధానంతరం అందరూ ఆ దీవిని గురించి మరచిపోయినట్టుంది. కాని ఆమరవుఎక్కువరోజులు లేదు.

గత రెండు సంవత్సరాలుగా, ఏటవటి పేరంటానికి వచ్చిన అతిథులు చాలా మంది హిందూమహాసముద్రంలో అన్వేషణలు జరిపారు. వారిలో, అమెరికన్ యుద్ధ కార్యాలయానికీ, బ్రిటిష్ యుద్ధ మంత్రిత్వ శాఖకూ చెందిన సంయుక్త బృందం ఒకటి. వారు కోకోదీవులు, అల్డాబ్రా దీవిని, చాగోస్ ద్వీప సముదాయాన్ని సందర్శించారు. దీనిలోనే యీ డైగోగార్షియా దీనికూడా చేరివుంది. రహస్యంగా జరిగిన యీ పర్యటనలు, అమెరికా సెలకొల్పదలచుకున్న నూతన సైనిక స్థావరాలకోసమే అని తరువాత బయటపడింది.

చాలా కాలంగా బ్రిటిషు ప్రభుత్వం జిబ్రాల్టరునుండి ఆస్ట్రేలియావరకూ వున్న తన స్థావరాల భవిష్యత్తును గురించి ఆందోళన పడుతోంది. ఆ స్థావరాలన్నింటి, వాటి కార్యకలాపాలు క్రమంగా పనిన్నగిల్లుతున్నాయి. సూయెజ్ కాలువ మండలంనుంచి, ఇరాక్ జోర్డానులలోని స్థావరాలనుంచి బ్రిటిష్ సైదళాలగవలసి వచ్చింది. ఏడెన్ కూడ బ్రిటన్‌కు దక్కేటట్టులేదు. బ్రహీన్‌లోకూడ పరిస్థితి ప్రశాంతంగా లేదు. సింగపూరు భవిష్యత్తుకూడా బ్రిటన్‌కు ఎక్కువ ఆందోళన కలిగిస్తోంది

అందుచేతనే యీ సైనిక స్థావర ప్రేమికులు హిందూ మహాసముద్రంలో డైగోగార్షియా దీవిని సందర్శించారు.

ఆంగ్లో-అమెరికన్ సైనిక వర్గాలు డైగోగార్షియా దీవికి చాలా ప్రాధాన్యతనిస్తున్నారు. టైమ్ అనే అమెరికన్ పత్రిక కథనంప్రకారం ఆ దీవిలో త్వరలోనే ఒక బ్రాడ్‌కాస్టింగ్ కేంద్రమూ, మూడు ఇంగ్లీషు పోలారిస్ జలాంతర్గాములకోసమూ, మూడు విమానవాహక నౌకలకోసమూ, డాక్‌లు, బాంబర్ విమానాశ్రయమూ నిర్మింపబడుతాయి. కొద్దిరోజులలోనే కోకోదీవిలోని కొబ్బరి చెట్లకు బదులు రాకెట్లను ఎగురవేసే సాధనాలు నెలకొల్పబడవచ్చునికూడా "టైమ్" పత్రిక బయటపెట్టింది.

అలాంటి సైనిక స్థావరాలను నెలకొల్పడం చాలా భారమైనవని. అందుచేత దానికయ్యే ఖర్చులో ఎక్కువభాగం అమెరికామీదికి తోసెయ్యాలని బ్రిటిష్ పాలక వర్గాలు ప్రయత్నిస్తున్నాయి. దానికి ప్రతిఫలంగా అమెరికన్ యుద్ధ కార్యాలయానికి డైగోగార్షియా దీవిని ఒక కమ్యూనికేషన్ కేంద్రంగానూ హిందూ మహాసముద్రంలో పరిస్థితిగిరే సప్తమ నౌకాదళానికి ఒక రిపేరింగు ఇంధన పూరక కేంద్రంగానూ ఉపయోగించుకునేహక్కు ఇవ్వబడుతుంది.

జనవాణి

యూనివర్సిటీ వింత ధోరణి

ఆర్యా,

ఉస్మానియా యూనివర్సిటీ ధోరణి అభ్యర్థులకు చాలా కష్టతరముగా పరిణమించుచున్నది. ఎట్లనగా గత సెప్టెంబర్ అక్టోబరు మాసములలో జరిగిన అప్లికేషన్ పరీక్షలయొక్క మార్కులపట్టికలు పంపకుండనే. మార్చిలో జరుపబడు పరీక్షలకొరకై ఫీజు చెల్లించుటకు గత 13వ తేదీని ఆఖరిరోజుగా నిర్ణయించుట ఆశ్చర్యముగానున్నది. తేదీని పొడిగించడం కొంతవరకు సమంజసంగా ఉన్నది. మార్కుల పట్టికలు అందకుండ ప్రయివేటు అభ్యర్థులు మార్చి పరీక్షకు ఫీజు చెల్లించుటెట్లు? అనాలోచితముగా తేదీ నిర్ణయించినపుడు, కనీసము సకాలములోనైనా మార్కుల పట్టికలు పంపించుట అవసరముగదా! అంతేగాకుండ మార్కుల పట్టికకై పెరుగా "సి" ఫారము ద్వారా ఐదు రూపాయలు చెల్లించి, దాని కాపీయొకటి అప్లికేషన్ ద్వారా పంపగా, దానిని సరిగా చూడకుండనే పదే పదే నోటీసులు పంపుచున్నారు. దీనికి అర్థమేమిటి?

కావున పంపిన ప్రతి అప్లికేషన్ ఫారములను చక్కగా పరిశీలించి, లేని వానికొఱకే నోటీసులు పంపునట్లు అధికారులు చర్య తీసుకొనగలరు. అంతేగాకుండ అభ్యర్థులకు సకాలములో మార్కుల పట్టికలను పంపిన తర్వాతనే పరీక్ష రుసుము చెల్లించుటకై ఆఖరి తేదీ నిర్ణయించునట్లు చూడడంఅవసరం. దీని విషయములో ఆంధ్రా యూనివర్సిటీ మాదిరిగా ప్రతి సంవత్సరము ఒకే తేదీ ఆఖరి రోజుగా నుండునట్లు చేయుట బాగుంటుంది.

ఒక అభ్యర్థి

భీమ్‌గల్

* * *

కడప కస్తూర్బా గరల్స్ హాస్టలు మూసివేత

ఆర్యా,

కడప పట్టణములో చాలా సంవత్సరాలుగా "మాతా కస్తూర్బా గరల్స్ హాస్టలు పేరుతో ఒక ప్రయివేటు హాస్టలు నడపబడుతుండేది, ఈ హాస్టలు అకస్మాత్తుగా డిసెంబర్ నెల 1వ తేదీ నుండి మూసివేయబడింది. హాస్టల్లో చదువుకుంటున్న పేదబాలికలు దాదాపు 20 మంది నిరాధారులై అన్నము పెట్టేదిక్కులేక వారి వారి గ్రామాలకు వెళ్ళిపోయారు. హాస్టలులో ఉన్నవారు హరిజనులు వెనుకబడిన తరగతుల పేదబాలికలు, ఆర్థిక స్థోమతలేనివారు. పైగా అర్ధ సంవత్సరపు పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో హాస్టలు మూసివేయుట చాలా దారుణము కడప పట్టణములో గవర్నమెంటు వారిచే నడుపబడు ఇంకో హాస్టలుకూడా ఉంది. కస్తూర్బా గరల్స్ హాస్టలులో చదువుకుండిన విద్యార్థినులను గవర్నమెంటు బాలికల హాస్టలులో చేర్చుకొనుటకు ప్రభుత్వము సత్వరమే తగు చర్యలు తీసికొని పేద, అనాథ, బాలికల, విద్యాభివృద్ధికి తోడ్పడమని కోరుతున్నాను. పై విషయములు కడప జిల్లా కలెక్టరు జిల్లా సోషియల్ వెల్‌ఫేర్ ఆఫీసరు తగు శ్రద్ధతో సత్వరమే విచారించి ఈ అర్థ సంవత్సరపు పరీక్షలకు విద్యార్థినులు తయారగుటకుగాను వారిని సత్వరమే హాస్టలులో చేర్చుకొనుటకుగాను, ఉత్తర్వు చేయవలసినది కోరుతున్నాను.

వి. సుబ్బరాయులు

కడప

* * *

వేల్పూరులో బియ్యం మరలకు విద్యుచ్ఛక్తి

ఆర్యా,

మా ఊరి జనాభా ఆరువేలు. మా ఊరిలో ఆరు హల్లరు మరలున్నాయి. విద్యుచ్ఛక్తి కోత, వల్ల అవి ఆడడంలేదు. పైగా రేషన్యూ శాఖ విధించిన నిర్బంధాల వల్ల మరలు నడపలేమని మిల్లుల యజమ

ఆహారానికి బదులు ఎరువుల దిగుమతికే మారకద్రవ్యం వాడకం

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 15 (యు.ఎన్.ఐ)

రాబోయే 12 నెలల అనంతరం ఆహారధాన్యాల దిగుమతులను నిలిపివేయాలని, ఆహారదిగుమతుల నిమిత్తం లభించే విదేశమారక ద్రవ్యాన్ని, ఎరువుల దిగుమతులకు, దేశంలో ఎరువుల ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి కావలసిన యంత్రాల దిగుమతులకు వినియోగించాలని, ప్లానింగు కమిషన్ సభ్యుడు డాక్టర్ వి. కె ఆర్. వి రావు నిన్న ఇక్కడ చెప్పారు.

ఆహారధాన్యాలదిగుమతులకు వెచ్చించే విదేశమారక ద్రవ్యాన్ని ఎరువుల దిగుమతులకు, దేశంలోనే ఎరువులను ఉత్పత్తి చేయడానికి నెలకొల్పే ఫ్యాక్టరీల యంత్రాల దిగుమతులకు, ఉపయోగపరిచినట్లయితే, మనఆహారోత్పత్తి పెల్కొనదగిన అభివృద్ధిని సాధిస్తుందని డాక్టర్ రావు వ్యాఖ్యానించారు. ఇందువల్ల బాలుగవ ప్రణాళికాంతానికి ఆహార రంగంలో స్వయం సమృద్ధిని రూపొందించడానికి దోహదం కలుగుతుంది.

హెంద్రవ్యవసాయ కార్యక్రమాలకు సంబంధించిన ప్రభావాధికారుల కేంద్ర సమావేశం, ప్రారంభ సదస్సులో డాక్టర్ రావు నాలుగవ ప్రణాళిక దృక్పథాన్ని గురించి ఉపన్యసించారు.

డాక్టర్ రావు, తన సూచనను పోషాహారణంగా వివరిస్తూ, ఆహారధాన్యాల దిగుమతులకు వెచ్చించే 71 కోట్ల రూపాయలు విలువగలవిదేశమారకద్రవ్యాన్ని ఎరువులదిగుమతులకువినియోగించినట్లైతే ఇందువల్ల 18 కోట్ల రూపాయలువిలువ గల 100,000 టన్నులు ఎరువులు లభిస్తాయని చెప్పారు. ప్రత్యామ్నాయంగా 10 లక్షల టన్నులు ఆహార ధాన్యాలు అదనంగా ఉత్పత్తి చేయడానికి వీలు కలుగుతుంది, 71 కోట్ల రూపాయల విదేశ మారక ద్రవ్యం వెచ్చిస్తేనాలుగు ఎరువుల ఫ్యాక్టరీలను నిర్మాణం చేయవచ్చు. ఈ ఫ్యాక్టరీలు 800,000టన్నుల ఎరువులను ఉత్పత్తి చేస్తాయి, 80 లక్షల టన్నుల ఆహార ధాన్యాల అదనపు ఉత్పత్తి సాధ్యమవుతుంది.

పన్నెండు నెలల తరువాత ఆహార ధాన్యాల దిగుమతులను నిలిపివేయాలన్న మాట వ్యక్తిగతంగా కావిస్తున్నట్టు డాక్టర్ రావు చెప్పారు.

నాలుగవ ప్రణాళికాంతానికి ఆహార రంగంలో స్వయం సమృద్ధిని సాధించి, ఆహారధాన్యాల దిగుమతులను నిలిపివేయాలని లక్ష్యించినట్టు డాక్టర్ రావు చెప్పారు.

ఆహారం విషయంలో స్వయం పోషక స్థితిని సాధించడానికి కుటుంబ నియంత్రణ పటిష్ఠమైన సాధనం.

భారత దేశంలోని వ్యవసాయోత్పత్తి రంగంలోని అస్థిమిత స్వభావం దృష్ట్యా మిగులు సంవత్సరాలలో, అదనపు నిల్వలను షేకరించడం మిక్కిలి అవసరమని ప్లానింగు కమిషన్ సభ్యుడు చెప్పారు.

సమగ్రమైన వ్యవసాయ ఆహార విధానాలు రూపొందించడం అత్యంతావసరమని డాక్టర్ రావు పేర్కొంటూ, నాలుగవ ప్రణాళికలో విశిష్ట లక్షణాలు వివరించారు

వ్యవసాయ కార్యక్రమాలతోపాటు, వ్యవసాయోత్పత్తితో సంబంధంగల ఇతర రంగాలకు చెందిన కార్యక్రమాలకుకూడా అధికప్రాధాన్యం ఇవ్వాలని ఆయన చెప్పారు.

వ్యవసాయ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతను వహిస్తున్న అధికారులను, ఒక చోటినుండి మరొక చోటుకు బదిలీలు చేయకూడదని డాక్టర్ రావు సూచించారు

నౌకాదళానికి చెందిన 25 మంది ఆఫీసర్లకు కమిషన్ హోదాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 16

నౌకా దళానికి చెందిన 25 గురు ఆఫీసర్లకు గత సెప్టెంబరు 14వ తేదీ నుంచి వారి ప్రస్తుత హోదాలో శాశ్వత కమిషన్లు మంజూరు చేశారు. వారి సీనియారిటీ కూడా యథాతథంగా పరిగణింపబడుతుంది. వీరికి ఇంతకు పూర్వం స్వల్పకాలిక కమిషన్లు మాత్రమే మంజూరు చేశారు. ఇప్పుడు వారి అర్హతలనుబట్టి శాశ్వత కమిషన్లు మంజూరు చెయ్యడం జరిగింది.

హిందుస్తాన్ మెషిన్ టూల్స్ ఫ్యాక్టరీ 5వ భాగం 27న ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 15(ఎఎన్ ఎస్)

హిందుస్తాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీకి ఐదవ విభాగానికి, ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి డిసెంబరు 27న ప్రారంభోత్సవం జరుపుతారు

హైదరాబాద్ నగరపరిసరాలలో కూకట్ పల్లిలో ఐదవ విభాగాన్ని నెలకొల్పడంతో ఇక్కడ ఒకమానవ పారిశ్రామిక ప్రాంతం శీఘ్రంగా అభివృద్ధి చెందుతుంది. ఇట్టిపరిశ్రమల స్థాపనవల్ల రాష్ట్రం పారిశ్రామికంగా సత్వరాభివృద్ధి చెందుతుంది

ఈ ఫ్యాక్టరీని నెలకొల్పిన ప్రదేశం గత 12 నెలలలో గొప్పమార్పుచెందింది పాంకేతిక విభాగానికి చెందిన భవనాలు, కార్యాలయ భవనాలనిర్మాణం పూర్తి యైంది.

ఈ ఫ్యాక్టరీ తొలి ఉత్పత్తి దశలో, 1969-70వ సంవత్సరంలో 5 కోట్లు రూపాయలు విలువగల పరికరాలను ఉత్పత్తిచేయాలని, లక్ష్యంగా నిర్ణయించారు. దాదాపు 3 వేల మంది ఈ ఫ్యాక్టరీలో పనిచేస్తారు. ద్వితీయదశలో 1972 - 73 వ సంవత్సరంలో ఉత్పత్తి ప్రమాణంరెట్టింపు అవుతుంది. వది కోట్ల రూపాయలు విలువగల పరికరాలు ఉత్పత్తియౌతాయి. ప్రత్యేక ప్రయోజనాల నిమిత్తం ప్రారంభించే యంత్రముల నిర్మాణంలో ఉత్పత్తిప్రారంభమౌతుంది.

పాకిస్తాన్‌నుండి 900 మంది భారతీయుల స్వదేశ ప్రయాణం

బొంబాయి డిసెంబర్ 15 (పి.టి.ఐ.)

వచ్చిమ పాకిస్తాన్‌లో నిర్బంధించబడిన మరి 900 మంది భారతీయులు వచ్చేవారంలో కరాచీనుండి నౌకలో బొంబాయి చేరుకుంటారని నేడిక్కడ తెలియ చేశారు.

ఈ 900 మంది భారతీయులు యీ నెల 21వ తేదీన బ్రిటిష్ నౌకాలో కరాచీ నుండి బయలు దేరతారనికూడా తెలియ చేశారు.

భారతీయులతో 28వ తేదీన బొంబాయి చేరే యీ నౌక వెయ్యి మంది పాకిస్తానీలను కరాచీ తీసుకు వెడుతుంది.

కోటి టన్నుల గోధుమ సరఫరా చేసినా చాలక పోవచ్చు

ఇండియా ఆహారఅవసరాలపై అమెరికా ప్రతినిధి వివరణ

వాషింగ్టన్, డిసెంబరు 15 ఏజి.

ఏడాదిలోపల కోటిటన్నుల గోధుమలు రవాణా చేసినప్పటికీ ఇండియా ఆహార అవసరాలు తీరకపోవచ్చుననే అమెరికా ఉన్నత ప్రభుత్వాధికారి ఒకరు నిన్న ఇక్కడ అన్నారు.

ఇండియా నెలకు ఎంతపరిమాణంలో గోధుమలు స్వీకరించడానికి ఏర్పాట్లు చేయగలుగుతుందో ఇప్పుడప్పుడే తెలియక పోవచ్చు. అమెరికామాత్రం పంపగలిగినంత అధికపరిమాణంలో పంపుతున్నది అని ఆయన అన్నారు.

ఇండియాలో పంట కెడిపోవడం వల్ల ఏర్పడిన అశాంతర పరిస్థితిలో ఆహార సరఫరాల గురించి మాట్లాడుతూ అమెరికా అధికారి పైవిధంగా అన్నారు

ఇండియాకుకోటి 50 లక్షల టన్నులు రవాణా చేసినప్పటికీ అమెరికాకు ఇంకా 5 కోట్ల బుషెళ్ళు నిల్వఉండగలదని ఆయన తెలిపారు.

అంతగా అవసరమైతే అమెరికా అధిక భూమిని సాగుబడిలోకి తెచ్చి గోధుమ ఉత్పత్తిని ఏడాదిలోపల రెట్టింపు చేయగలదని ఆయన ప్రకటించారు.

"శాంతి కోసం ఆహారం" పథకం కింద ఇండియాకు ఆహారధాన్యాల సరఫరాను అమెరికా నిలిపివేయలేదని, ఎటా 60 లక్షల టన్నుల గోధుమలు ఇండియాకు సరఫరా చేయడం' సాగుతూనే ఉన్నదని కూడా ఆయన అన్నారు.

కోటిటన్నుల గోధుమలవల్ల ఇండియా అవసరాలు తీరకపోవచ్చు. ఇండియాకు వచ్చిన ఆహార సంక్షోభం దేశ జ్యాతమైనది. ఆ సంక్షోభాన్ని తొలగించడం అమెరికా తనవల్లకాగల సహాయాన్ని చేస్తుంది అని ఆయన ప్రకటించారు.

గోదావరి బ్యారేజి నిర్మాణానికి రైతులనుండి రుణం

నీటిపారుదల శాఖామంత్రి సుబ్బారెడ్డి సూచన

హైదరాబాద్, డిసెంబర్ 16 (ఎ. యన్. యస్)

గోదావరి బ్యారేజి నిర్మాణం వల్ల ప్రయోజనం పొందే రైతులు ఎకరానికి 60 రూపాయలు చొప్పున రుణం ఇవ్వాలని రాష్ట్ర నీటి పారుదల శాఖామంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డినిన్నసూచించారు.

ఈ విధంగా రుణంచెల్లించే పక్షంలో వచ్చే జూలై నెలలోనే బ్యారేజి నిర్మాణం ప్రారంభించవచ్చునని ఈ బ్యారేజి శంకుస్థాపన చేయడానికి ప్రధానిశాస్త్రిని ఒప్పించగలనని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

ఈ నెల 25వ తేదీన ధవళేశ్వరంలో జరుగనున్న రైతు మహాసభలో ఈ విషయం ప్రతిపాదించదలచానని శ్రీసుబ్బారెడ్డి నిన్న ఇక్కడ పత్రికావిలేకరులగోష్ఠిలో ప్రసంగిస్తూ చెల్లడించారు.

ఈ బ్యారేజి నిర్మాణంపూర్తి అయిన తరువాత అదనంగా 2 లక్షల భూమి సాగుకు నీరులభిస్తుంది.

సంగారెడ్డి మెడికల్ ఉద్యోగుల సంఘ నూతన కార్యవర్గం

(ఆంధ్రభూమి విలేకరి)

సంగారెడ్డి, డిసెంబర్ 16

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఉద్యోగుల సంఘ సంగారెడ్డి శాఖ సమావేశం ఈ నెల 12వతేదీన శ్రీఆర్. కాలచెన్నయ్య అధ్యక్షతన జరిగినప్పుడు ఉత్కిరించిన కార్యవర్గానికి ఎన్నుకొన్నారు. అధ్యక్షుడు శ్రీ పి. ఎస్.సి. శామల్, ఉపాధ్యక్షుడు శ్రీ అడివయ్య, కార్యదర్శి శ్రీ దయానంద్, కోశాధికారి శ్రీఆర్ కాలచెన్నయ్య, సంయుక్త కార్యదర్శి శ్రీ పి. బాలముకుందదాస్ సభ్యులు సిస్టర్ సుజాన్, సిస్టర్ దేవకరన్, శివమ్మ, పోచమ్మ, రాములు,సురేంద్ర సింగ్, మహమద్ నసీర్ అలీ, మహమద్ ఖాన్, పోచన, దుర్గయ్య రక్షణనిధికి గానుపీఠందరూ జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. భద్రయ్యకు రు. 50. లు సమర్పించారు,

శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో సంజీవరెడ్డి, సుబ్బారెడ్డి పర్యటన

హైదరాబాద్, డిసెంబర్ 16 (ఎ.యన్.యస్)

కేంద్ర ఉక్కు పరిశ్రమలు గనుల శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, రాష్ట్ర ఆహారశాఖా మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి ఉభయులూ కలసి ఈ నెల 19వ తేదీనుండి 28వ తేదీ వరకు విశాఖపట్టణం శ్రీకాకుళం జిల్లాలలో పర్యటిస్తారు,

చైనా పెద్దయెత్తున అణ్వస్త్రాలు తయారు చేసుకునే సూచన

నాటో రాజ్యాలకు అమెరికా హెచ్చరిక

పారిస్ డిసెంబర్ 16 ఎ ఎఫ్.పి

మరికొంతకాలంలో చైనా సమృద్ధిగా అణ్వస్త్రాలు సమకూర్చుకోగలదనీ ఖండాంతర రాకెట్లను తయారుచేసే కార్యక్రమాన్ని ఈవరకే బహుశా ప్రారంభించి ఉండవచ్చనీ అమెరికా రక్షణమంత్రి మక్‌నమారా అన్నారు

నాటోరాజ్యాల మంత్రిమండలి సమావేశంలో నిన్న ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

1975 కల్లా ఖండాంతర రాకెట్లను ప్రయోగించేదశ చైనాకు రావచ్చు. 1967వ సంవత్సరానికల్లా మధ్యతరహా రాకెట్లను సమకూర్చుకొనడానికి ఇప్పటి నుండే కృషి ప్రారంభించిఉండవచ్చు

అందువల్ల చైనాను ప్రతిఘటించడానికి ఆసియా రాజ్యాలవైపు నాటో తన దృష్టిని కేంద్రీకరించాలని మక్‌నమారా విజ్ఞప్తిచేసారు.

కేరళలో 11 మంది డిటెన్యూల విడుదల

త్రివేంద్రం డిసెంబర్ 16 (పి. టి. ఐ.)

కేరళలో గత కొద్ది రోజులలోనూ 11 మంది అతివాద కమ్యూనిస్ట్ డిటెన్యూలను విడుదలచేసారు. డిటెన్యూల రాజకీయ దృక్పథంలో మార్పు వచ్చిందని అభిప్రాయం కలిగినందున వారిని విడుదలచేయడానికి ప్రభుత్వంఉత్తర్వులు ఇచ్చినట్టు తెలుస్తున్నది.

ప్రేలుడు ప్రమాదంలో 14 మంది కార్మికుల దుర్మరణం

వెల్కోమ్, డిసెంబర్ 16

వర్జినియా బంగారం గనివద్ద సంభవించిన ఒక ప్రేలుడు సంఘటన ఫలితంగా 14 మంది అమెరికన్ గని కార్మికులు మరణించారు మరో ఆరుగురు గాయపడ్డారు

చౌక బారు పలుకుబడి జనసంఘం ధ్యేయంకాదు

రాష్ట్ర ఆర్గనైజర్ రాగూర్ అభిభాషణ

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, డిసెంబరు 16

జనసంఘం చవకబారు ప్రచారాన్ని, ప్రాబల్యాన్ని ఎన్నడూ వాంఛించదనీ, ప్రజల మధ్యకు వెళ్లి వారికి నచ్చచెప్పి, వారికి నిజమైన సేవజేసి, ఆ విధంగా ప్రజలలో పలుకుబడి సముపార్జించుకొంటుందనీ, ఏదయినప్పటికీ జాతీయత, దేశభక్తి, గీటు రాయిగాగల జనసంఘాన్ని ఇప్పుడు పత్రికలు కొందరు అగ్ర నాయకులు బాగా గుర్తిస్తున్నారనీ, ఇది ప్రశంసార్హమైన విషయమనీ రాష్ట్ర జనసంఘ ఆర్గనైజర్ శ్రీ రాగూర్ అన్నారు.

రాష్ట్ర జనసంఘ అధ్యక్షుడు శ్రీ జూపూడియాజ్ఞ నారాయణ గృహంలో ఏర్పాటయిన సభలో ప్రసంగిస్తూ శ్రీ రాగూర్ పై విధంగా అన్నారు. ఇటీవల ఇచ్చట జరిగిన సంఘ మహాసభల దిగ్విజయానికి సహకరించిన అహ్వాన సంఘ సభ్యులకు ఇతర పెద్దలకు కృతజ్ఞత తెలియజేసే నిమిత్తం ఏర్పాటయిన ఈ సభకు జిల్లా నలుమూలల నుండి జనసంఘ కార్యకర్తలు పలువురు హాజరైనారు.

రాష్ట్ర జనసంఘ అధ్యక్షుడు శ్రీ జూపూడియజ్ఞ నారాయణ స్వాగత వచనాలు పలికారు.

అనంతరం సభల సందర్భంలో పనిజేసిన కార్యకర్తలను శ్రీ జూపూడియజ్ఞ నారాయణ పరిచయం జేశారు శ్రీయుతులు శాశాయ్య చౌదరి, వీర భద్రసామి వేంకట్రావు ప్రభృతులు ప్రసంగించారు.

వీరోచిత బహుమతి

అంబాలా, డిసెంబర్ 16 (పి.టి.ఐ)

రక్షణమంత్రికంటె సైనిక వైమానికదళాధికారులకు ఖడ్గాలుబహూకరించడం ముంచిదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ అన్నారు.

ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన సైనిక విన్యాసంలో పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ ఒక ఖడ్గాన్ని రాష్ట్ర హోమ్ మంత్రి శ్రీ దర్బారాసింగ్ అంబాలా పౌరుల తరఫున మరో ఖడ్గాన్ని శ్రీ చవాన్‌కు బహూకరించారు. శ్రీ చవాన్ వెంటనే ఆ ఖడ్గాలను తమ ప్రక్కనే ఉన్న పశ్చిమ మండల ప్రధాన సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ హరిబక్ష్‌సింగ్‌కు వైమానికదళ ప్రధానాధికారి ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్‌కు బహూకరిస్తూ "ఈ ఖడ్గాలను బహుమతిగా స్వీకరించడానికి మీరే అర్హులని" అన్నారు.

చైనాలో ఘోరమైన అనావృష్టి పరిస్థితి

న్యూఢిల్లీ, డిసెంబర్ 16

చైనా ఉత్తర ప్రాంతమంతటా అనావృష్టి విపరీతంగా వుంది "పీపుల్స్ డెయిలీ" పత్రిక నవంబరు 16వ తేదీ సంచికలో యీ విషయాన్ని ప్రస్తావిస్తూ యిలా వ్రాసింది "ఉత్తరచైనాఅంతటా యీ సంవత్సరం వర్షాభావంతోపూర్తిగా దెబ్బతిన్నది. కొన్ని జిల్లాలలోని పరిస్థితి చూస్తే, వందేళ్లలోపు యింతటి అనావృష్టి ఎన్నడూ సంభవించలేదు."

మంగోలియా నుంచి పాంటంగ్ రాష్ట్రం వరకూ షాన్సీ, హోనాన్, ఉత్తర అన్‌వేజ్ రాష్ట్రంవరకూ, వర్షాభావ పరిస్థితి ఎక్కువగా వుంది.

చైనీస్ పత్రికలలో ప్రచురించబడిన వాతావరణ సూచనల ప్రకారం, ఈ వర్షాభావ పరిస్థితి ఈ శీతాకాలం, వచ్చే వేసవి వరకూ వుంటుందని తెలుస్తోంది. లోగడ ఒకసారి జరిగినట్లు ఈ పరిస్థితి మూడు నాలుగేళ్ల వరకూ కొనసాగవచ్చు.

ఈ పరిస్థితి ఏర్పడిన ప్రాంతంలోని అధికారులు, ప్రజలలోని వైరాగ్యం పీపుల్సు డెయిలీ పత్రికలో ప్రచురించిన గాథలలో ప్రతిబింబిస్తున్నది. ఆకాశం వంక చూస్తూ, వర్షంకోసం ఎదురు తెన్నులుచూచే పరిస్థితికి స్వస్తిచెప్పాలని ఈ పత్రిక వ్రాసింది. అనేక మంది అధికారులను ఉత్తర చైనా గ్రామాలకు పంపారట. అనావృష్టిని ఎదుర్కొనడంలో, రైతులకు తోడ్పడే నిమిత్తం 200,000 మంది పార్టీ కార్యకర్తలను సెప్టెంబరులోనే ఈ ప్రాంతానికి పంపారట. ఉత్తర చైనాలోని ఈ అనావృష్టి పరిస్థితి, 1966లో అమలు జరుగనున్న మూడవ పంచవర్ష ప్రణాళికకు దెబ్బ అని చైనా అధికారులు భయపడుతున్నారు. ఎందుకంటే తృతీయ ప్రణాళికలో వ్యవసాయోత్పత్తుల పెంపుదలకు అత్యధిక ప్రాధాన్యం యిస్తున్నారు.

గోధుమ పంట కొరత నుభర్తీ చేసేందుకు, 466 మిలియన్ల బుషెళ్ల గోధుమ కొనుగోలుకు చైనా, కెనడాతో ఒక ఒప్పందం చేసుకున్నది, ఈ ఒప్పందం మాంట్రియల్‌లో క్రిందటి నెలలో కుదుర్చుకోడం జరిగింది. మొదట్లో. 1966 ఆగస్టు 1 నుంచి 1969 జూలై 31 లోగా 122 మిలియన్ల బుషెళ్ల గోధుమను కొనడానికి అంగీకరించబడింది. దరిమిలా 280 మిలియన్ల బుషెళ్ల గోధుమనుకొనడానికి అవకాశం కల్పించబడింది. ఈ ఒప్పందం గడువును మరో 5 ఏళ్లకు పొడుగించవచ్చు.

ఉత్తర వియత్నాంలోని విద్యుత్ కేంద్రంపై అమెరికా విమానాలదాడి

సైగాన్ డిసెంబర్ 16 (రాయిటర్)

హోనోయ్ నగరం హైఫాంగ్‌లేవు మధ్యలోఉన్న పారిశ్రామిక ప్రాంతంపై అమెరికా యుద్ధ విమానాలు నిన్న బాంబులు కురిపించినవి.

అమెరికా యుద్ధ విమానాల దాడి ఫలితంగా హోనోయ్‌కు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రంలో చాలా భాగం ధ్వంసమయినది.

ఉత్తర వియత్నాం విమాన విధ్వంసక శతఘ్నుల కాల్పులకు గురియై ఒక అమెరికన్ విమానం నేలకూలినది,

దక్షిణవియత్నాంలో, సైగాన్ పాలిమేరలలో వియత్కాంగ్ గెరిల్లాలు, సైగాన్ ప్రభుత్వ సైనికుల మధ్య పోరాటం సాగుతూనే ఉన్నది. ఈ సంఘర్షణలో ఇద్దరు వియత్కాంగ్ గెరిల్లాలు మరణించారు

ఇఫ్తెకరుద్దీన్ నిరాహార దీక్ష విరమణ

నిజామాబాద్, డిసెంబర్ 16(ప.ఎస్.ఎస్)

చక్కెర ఫ్యాక్టరీలలో పని విధానాలు-పరిశీలనకు సంబంధించి ఇండస్ట్రియల్ ఇంజనీరు సిఫార్సులను అమలు పరచకుండా, ఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సంఘం నిర్ణయాన్ని గౌరవించడానికి ఫ్యాక్టరీ యజమానులు అంగీకరించిన ఫలితంగా నిజామ్ చక్కెర ఫ్యాక్టరీ మజ్దూర్ సభ ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ ఇఫ్తెకరుద్దీన్ తమ నిరాహార దీక్షను మంగళవారం నాడు విరమించారు

ఫ్యాక్టరీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ అజమ్‌అలీ గ్లాసులో ఇచ్చిన నిమ్మరసం పుచ్చుకొని శ్రీ ఇఫ్తెకరుద్దీన్ దీక్ష విరమణ చేసారు. ఆతర్వాత శ్రీ ఇఫ్తెకరుద్దీన్‌కు పలువురు పూలమాలలు వేసారు.

కార్మికుల ఇతర కోర్కెలగురించి హైదరాబాదులో సంప్రతింపులు జరుగుతాయి, ఈ విషయానికి సంబంధించి సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్టు కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్.పి. గిరిజా లేబర్ కమిషనర్ చెప్పినట్టు తెలుస్తున్నది.

విశాఖపట్టణంలో అంగవైకల్యం చెందిన పిల్లల పునరావాస కేంద్రం

విశాఖపట్టణం, డిసెంబరు 16

రాణి చంద్రామణిదేవి పిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఇక్కడ స్థాపించిన అంగవైకల్యము చెందిన బాల బాలికల సంక్షేమకేంద్రానికి డిసెంబరు19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖడిప్యూటీ మంత్రి శ్రీ ఆర్. జానార్దనరావు అధ్యక్షత వహిస్తారు. ప్రారంభంలో 80 మంది పిల్లలను చేర్చుకుంటారు కాలక్రమేణా ఈ కేంద్రంలో 100 మందికి పునరావాసం కల్పించటానికి ఏర్పాటు చేస్తారు.

నగరంలో ఎస్.ఎస్.పి. రాష్ట్రీ శాఖ కార్యవర్గ సమావేశాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 16

సంయుక్త సోషలిస్ట్ పార్టీ రాష్ట్రీ శాఖ కార్యవర్గ సమావేశం ఈనెల 18, 19 తేదీలలో హైదరాబాద్‌లో జరుగుతుందని పార్టీ కార్యదర్శి శ్రీ యం. బి. రామస్వామి తెలుపుతున్నారు.

ఈ సమావేశంలో రాష్ట్రీ ఎస్.ఎస్.పి కార్యవర్గం జూమ పరిస్థితులు, దేశ పరిహద్దుల పరిస్థితి మొదలైన వాటిని చర్చిస్తుంది.

విద్యార్థి హత్యకేసు దర్యాప్తునకై పోలీసు జాగిలాలు

హైదరాబాద్, డిసెంబర్ 16 (ఎ.యన్.ఎస్)

గుంటూరు హిందూ కాలేజి విద్యార్థి అశ్వనీకుమార్ హత్యకేసు దర్యాప్తులో తోడ్పడడానికిగాను 'జిక్కి', 'పెబెల్' అనే రెండు పోలీసు జాగిలాలను నగరంనుండి నిన్న గుంటూరుకు పంపడం జరిగినది.

అశ్వనీకుమార్ శవం కాలేజిశాంతిని చెట్టుక్రింద పడిఉండగా నిన్న ఉదయం కనుగొన్న విషయం పాఠకులకు విదితమే.

మద్రాసుకుఆంధ్రమండి 50 వేల టన్నుల ధాన్యం రవాణా

మదరాస్, డిసెంబర్ 16 (పి.టి.ఐ)

ఆంధ్రప్రదేశ్ మదరాస్‌కు సరఫరా చేస్తానన్న లక్ష టన్నులకు బదులుగా ఈ ఏడాది 50 వేల టన్నులు మాత్రమే సరఫరా చేసిందని ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నిన్నఇక్కడ అన్నారు.

1966 సంవత్సరంలో నిర్ణీత కోటాకంటె అధిక పరిమాణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికు బియ్యం సరఫరాచేసేమిగులు రాష్ట్రాలకు ప్రోత్సాహక బోనస్ చెల్లింపు పాక్షికం కల్పించాలని కేంద్ర ఆర్థిక మంత్రి పంకజ్ పంచట్టు శ్రీ భక్తవత్సలం ప్రకటించారు.

అదనంగా సరఫరాచేసే బియ్యం ధరపై 20 శాతం బోనస్‌గా ఆశ్చర్యపడి టి. టి. కె. సూచించినట్టు ఆయన తెలిపారు.

కేరళకు ఈ నెల 15 నుండి 20 వేల టన్నుల మేరకు సరఫరా చేయడానికి మదరాస్ అంగీకరించినదని, ఇది కలుపుకొని మొత్తం మీద ఈ ఏడాది మదరాస్ ప్రభుత్వం కేరళకు లక్షన్నర టన్నుల బియ్యం సరఫరా చేసినదని ఆయన అన్నారు.

మదరాస్‌కు మామూలుగా నెలకు 15 వేల టన్నుల గోధుమలు అవసరంకాగా 3 వేల టన్నులు మాత్రమే వస్తున్నాయని ఆయన అన్నారు.

అమెరికాలో చదువుకు వెళ్ళే మన విద్యార్థులకు మొదట ఇంగ్లీషు బోధన

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 యుఎన్ఐ

భారతీయ విద్యార్థులకు ఇంగ్లీషు భాషలో సరియైన పరిజ్ఞానం లోపించడం వల్లనే, అమెరికాలోని సాంకేతిక శిక్షణాలయాలలో సరాసరి ప్రవేశం లభించలేదు.

అమెరికాలోని సాంకేతిక శిక్షణా సంస్థలలో భారతీయ విద్యార్థులు చేరడానికి పూర్వం, వారు అక్కడ 10 నెలల పాటు ఇంగ్లీషు భాషాధ్యయనం చేయవలసి వుంటుంది.

వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ, విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లాకు క్రాసిన లేఖవల్ల ఈ విషయం వెల్లడైంది.

ఈ లేఖాన్ని శ్రీ చాగ్లా దృష్టికి తీసుకొనివస్తూ, ఇంగ్లీషు భాషలో ప్రావీణ్యాన్ని పెంపొందించడానికి ప్రత్యేక శిక్షణా తరగతులను ఏర్పాటు చేయాలని అమెరికా విశ్వవిద్యాలయాలు సూచించినట్టు శ్రీ నెహ్రూ తెలిపారు.

ఈ విషయాన్ని, కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా యూనివర్సిటి గ్రాంట్సు కమిషన్‌కు, విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లకు నివేదించడం సంభవం.

విద్యావ్యవహారాల కమిషన్ సభ్యులతో శ్రీ చాగ్లా జరిపిన చర్చలలో ఈ విషయాన్నికూడా ప్రస్తావించారు. పాఠశాలలు ఇంగ్లీషు సాహిత్యంతో పరిచయం అవసరం లేకపోయినప్పటికి సులభశైలిలోఉన్న ఇంగ్లీషు భాషను అవగాహన చేసుకోగలశక్తి పెంపొందించాలని కమిషన్ సభ్యులు అభిప్రాయపడ్డారు.

వివిధ భాషలను నేర్చుకోవడానికి శాస్త్రీయ సాంకేతిక వైజ్ఞానిక పద్ధతులు [illegible] ప్రత్యేక శిక్షణా తరగతులు భాషా [illegible] పాఠశాలలు [illegible] ఛాగ్లా [illegible]

తుపాను ఫలితంగా తూర్పు పాకిస్తాన్‌లో అపార జన నష్టం

కరాచీ, డిసెంబర్ 16 (రాయిటర్)

తూర్పు పాకిస్తాన్‌లో చిటగాంగ్, కాక్స్‌బజార్ మధ్య కోస్తా ప్రాంతానికి వెనుతుపాన్ కారిడి ఫలితంగా పదివేలను డి 5 వేల వరకూ జన నష్టం సంభవించి ఉంటుందని అనుమానిస్తున్నట్టు ఢాకానుండిఅనధికారవార్తలుఅందాయి

తూర్పు పాకిస్తాన్‌లో గత మే నెలలోను పాన్ ఫలితంగా 17 వేల మంది మరణించినట్టు అధికారికంగానే ప్రకటించారు.

నిన్నటి తుపాన్‌లో గంటకు వంద మైళ్ళ వేగంతో వెనుగాలులు వీచాయి వార్తా సౌకర్యాలు విచ్ఛిన్నమైనాయి.

పరిస్థితిని స్వయంగా పరిశీలించే నిమిత్తం తూర్పు పాకిస్తాన్ గవర్నర్ అబ్దుల్ మొనేమ్‌ఖాన్ ఢాకా నుండి విమానంలో చిటగాంగ్ వెళ్లారు.

నేపాల్ ఉన్నతాధికారి బర్తరఫ్

ఖాట్మండు, డిసెంబర్ 16 (పి.టి.ఐ)

నేపాల్ గూఢచారిశాఖకు చెందిన ఉన్నతాధికారి జాపాదేవిసింగ్ జాపాను పదవి నుండి తొలగించారు సిక్కిమ్ దేశస్థుడైన లాల్ బహాదుర్ లన్నయత్ అనే మరోవ్యక్తిని దేశంనుండి బహిష్కరించారు.

కృష్ణా డెల్టా రైతుల సభ ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబర్ 16

రెండవ పంట, ఎరువుల సరఫరా మొదలైన సమస్యలను గురించి చర్చించడానికిగాను కృష్ణా డెల్టా రైతులు డిసెంబర్ 24వ తేదీన విజయవాడలోని రైస్ మిల్లర్లహాలువద్ద సమావేశంకావాలని రైతు కాంగ్రెస్ కన్వీనరు శ్రీ సి. కాలిరెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేసారు పి. సి. పి అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

గౌలిపూరాలో మార్కెట్ నిర్మాణానికై కమిషనర్‌కు విజ్ఞప్తి

హైదరాబాద్ డిసెంబర్ 16

గౌలిపూరాలో మార్కెట్ నిర్మాణానికి సత్వర చర్యలు గైకొనవలసిందిగా వాలిబండ మండల జనసంఘం మునిసిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసింది.

మార్కెట్ కుగాను మునిసిపల్ కార్పొరేషన్ ఇదివరకే 30 వేల రూపాయలను మంజూరు చేసింది.

క్రొత్తది!

తలనొప్పా? రొంపా? ఫ్లూ?

అవెదన్®

avedan

अवेदन

అద్భుతమగు 'ఎపెక్'తో త్వరగా, సురక్షితముగా, నిశ్చయముగా తగ్గిపోవును



వచ్చే ఏప్రిల్ నుండి సికింద్రాబాద్, మద్రాసు మధ్య సరాసరి రైలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, డిసెంబర్ 16

సికిందరాబాదునుండి మద్రాసికు సరాసరి పెస్సెంజర్ సర్వీసు 1966 వ సంవత్సరం సప్టెంబర్ 1వ తేదీనుండి అమలులోకి వస్తుందని సెంట్రల్ రైల్వే జోనల్ జనరల్ మేనేజరు శ్రీ రతన్‌లాల్ నేడు శాసన సభ్యులు శ్రీ కొత్తూరి నీలయ్యగుప్త, ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల, విత్తనాల వర్తకుల సంఘం సభ్యులు రాజా పురుషోత్తం శ్రీ చిలకలూరి, శ్రీ ప్రేంజీ ప్రభృతులకు చెప్పారు.

సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ రతన్‌లాల్, డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ ఎ. ఆర్. సుందరరాజన్ ఇతర డివిజనల్ అధికారులతో నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు. స్టేషన్ సూపరింటెండెంటు శ్రీ ఎ.ఎస్ దయాశంకర్ జనరల్ మేనేజర్‌కు స్వాగతం చెప్పారు.

జనరల్ మేనేజరు శ్రీ రతన్‌లాల్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డితో సమావేశమైనారు.

శ్రీ రతన్‌లాల్ ఆహార ధాన్యాల వర్తకుల సంఘం ప్రతినిధులతో సంప్రదిస్తూ హైదరాబాదునుండి ఢిల్లీకి ప్రస్తుతం సరాసరి పెస్సెంజర్ సర్వీసును ఏర్పాటు చేయడం సాధ్యంకాదని. 1967లో ఇంటర్ లైనులను వేసిన పిమ్మట వీలువడుతుందని చెప్పారు.

కాచిగూడనుండి భాంద్వాకు రైలు ప్రయాణంచేసే కాలాన్ని తగ్గించడాన్ని శ్రీ రతన్‌లాల్ ప్రస్తావిస్తూ సెంట్రల్ రైల్వేలో మీటర్ గేజి ఫ్రెయిట్ వేగం అత్యధిక స్థాయిలో వుందని తెలిపారు. వివాహాల సందర్భంలో పెండ్లిపార్టీలు ప్రయాణం చేయడానికి వీలుగా ఇంకా 8 టూరిస్టుకారులు యిప్పుడు నిర్మాణదశలో ఉన్నాయని శ్రీ రతన్‌లాల్. ఆహారధాన్యాల వర్తకుల సంఘం సభ్యులకు చెప్పారు.

సికిందరాబాద్ వద్ద గూడ్స్‌షెడ్‌కు కవ్వనువేసే పని చురుకుగా సాగుతూందని ఆయన అన్నారు.

బొంబాయి-షోలాపూర్ రోడ్డుపైన సనత్‌నగర్ రైల్వేస్టేషన్ సమీపంలో 4అడుల 50వేల రూపాయల వ్యయంతో ఓవర్ బ్రిడ్జిని నిర్మాణం చేసే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని, తుదినిర్ణయంకోసం శాసనసభకు సమర్పిస్తున్నామని శ్రీ రతన్‌లాల్ చెప్పారు. సనత్‌నగర్ రైల్వేస్టేషన్ వద్ద 10 టన్నులు ప్రమాణం గల క్రేన్ త్వరలో వెలకొల్పబడుతుందని కూడా ఆయన తెలిపారు.

రైల్వేమజ్దూర్ యూనియన్ ప్రతినిధుల రాయబారం

జాతీయ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు శ్రీయుతులు ఆ.ఆర్. గోవిందరావు, హనుమంతరావు, వి.ఎస్. శాస్త్రి, ఎస్. శాయిలు, ఎం.ఎ. భాలిక్ ఎం. యాదగిరి, ఆర్. ఆంజనేయ, కె. పురుషోత్తం. ఎం. డి, స్వామినాథన్, పి.ఆర్. కోటిక్, సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీరతన్‌లాల్ వద్దకు రాయబారం వెళ్లి ఆయనకు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

వివిధ ప్రాంతాలనుండి ఆహారధాన్యాలను సేకరించడానికి వాగన్‌లను సరఫరా చేసి తోడ్పడాలని ఈ విజ్ఞాపన పత్రంలో అభ్యర్థించారు. రైల్వే వినియోగదారులకు కావలసిన ఆహారధాన్యాల రవాణా సందర్భంలో నిర్బంధాలు తొలగించాలని కోరారు. ఇంజనీరింగు విభాగాలైన మెకానికల్, ఎలెక్ట్రికల్ శాఖ సిబ్బందికి దుస్తులు ఇవ్వాలని. ఈ విజ్ఞాపన పత్రంలో అభ్యర్థించారు. డివిజనల్ కార్యాలయాలలోను అకౌంటు కార్యాలయాలలోను, లోకో షెడ్డులలోను చాలినంతమంది సిబ్బందిని నియమించాలని 18 వెలలకు మించి సర్వీసు చేస్తున్న సిబ్బంది ఉద్యోగాలు ఖాయంచేయాలని జనరల్ మేనేజర్‌కు విజ్ఞప్తి చేశారు.

రాయబారవర్గ ప్రతినిధులు నివేదించిన విషయాలను జనరల్ మేనేజర్ శ్రీ రతన్‌లాల్ శ్రద్ధతో ఆలకించి, రైల్వేసిబ్బంది వినియోగదారుల సహకార సంస్థలు సమర్థతతో కృషిచేయడానికి, అవసరమైనసౌకర్యాలుకల్పించడానికి హామీనిచ్చారు. ఇంజనీరింగ్ శాఖల సిబ్బందికి దుస్తులు సరఫరాచేయడానికి ఆయన అంగీకరించారు. నూతన రైల్వే మండలం ఏర్పాటు కావడానికి పూర్వం సమర్థతగల సిబ్బంది ఉద్యోగాలు ఖాయంచేయడానికి, చాలినంతమంది గుమాస్తాల నియమించడానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్టు జనరల్ మేనేజర్ చెప్పారు. పరస్పర అంగీకారంతో ఒకచోటి నుండి మరొకచోటికి గుమాస్తా సిబ్బందిని బదిలీలు చేయడానికి ఆయన హామీనిచ్చారు.

సెంట్రల్ రైల్వే మజ్దూర్ సంఘం ప్రతినిధివర్గ రాయబారం

సెంట్రల్ రైల్వే మజ్దూర్ సంఘం ప్రతినిధులు శ్రీయుతులు శ్రీ డి. ఎస్. తోకం, పి. ఎస్. భట్టాచార్య జి. వి. రావు. ఆర్. పాండురంగం, బి.కేసింగ్ వి. శాస్త్రి, కె. ఎమ్. నరసింహ, వి. ప్రభాకర్, టి. రోబర్ట్, డి. లోకనాథం, జనరల్ మేనేజర్ శ్రీ రతన్‌లాల్‌వద్దకు నేడు రాయబారంవెళ్లారు.

సికిందరాబాద్, పోలాపూర్ డివిజన్‌లో పని చేసే శాశ్వాలికసిబ్బందికి ఉద్యోగాలు. నూతన మండలం ఏర్పడడానికి 6 రోజులు ముందుగానే ఖాయం చేయబడతాయని, వీలైనంత ఎక్కువమంగి ఉద్యోగాలు ఖాయం చేయాలని ప్రధానాధికారికి ఉత్తరువులు జారీచేశానని శ్రీ రతన్‌లాల్ వెల్లడించారు.

ఆహారధాన్యాలవర్తకులసమస్యల నిమిత్తం వాగన్‌లు సరఫరా

రాయబార వర్గ ప్రతినిధులుచేసిన అభ్యర్థనగురించి శ్రీ రతన్‌లాల్ ప్రస్తావిస్తూ, ఈ సందర్భంలో అవసరమైన చర్యలు తీసుకొన్నట్టు తెలిపారు.

వినియోగదారుల సొసైటీల కార్యవర్గసభ్యులు, తమ సంఘాలకు అవసరమైన కొనుగోళ్ళుచేయడానికి వెళ్ళే సందర్భంలో, వారికి సెలవు. రైల్వే ప్యాసులు ఇచ్చే సౌకర్యం ఏర్పాటుచేసే సందర్భంలో రైల్వేబోర్డుతో సంప్రదించడానికి జనరల్ మేనేజరు అంగీకరించారు.

రైల్వేసిబ్బంది పిల్లల విద్యాప్రయోజనాల నిమిత్తం ప్రస్తుతం భాజీపేటలో నిర్వహిస్తున్న మాధ్యమిక పాఠశాలను, ఉన్నతపాఠశాలగా మార్చాలని రాయబారవర్గ ప్రతినిధులు జనరల్ మేనేజర్‌కు విజ్ఞప్తి చేసారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితి. రైల్వే పరిపాలనాశాఖను సంపూర్ణంగా సమర్థించడానికి కార్మికులు తమకు న్యాయబద్ధంగా లభించే సెలవులను కూడా వినియోగపరచుకోకుండా తమ విధ్యుక్తవిధులను నిరవధికంగా కొనసాగించడానికి, తమ సభ్యులు యావన్మంది సిద్ధంగా ఉన్నారని రాయబారవర్గ ప్రతినిధులు జనరల్ మేనేజర్ శ్రీ రతన్‌లాల్‌కు హామీని ఇచ్చారు.

కాకోడ్కర్ విషయం సిబిఐ దర్యాప్తుచేయాలని నిజలింగప్ప సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (పిటిఐ)

గోవా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కాకోడ్కర్ బొంబాయి నుండి హఠాత్తుగా అదృశ్యమైన సంఘటనపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్‌వెస్టిగేషన్ అధికారులు దర్యాప్తు చేయాలని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప ఇక్కడ అన్నారు.

ఈ విషయమై తాను ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి ఇదివరకే జాబుగూడా వ్రాసియున్నామని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

ఒక రాజకీయ నాయకుడు అదృశ్యం కావటం ఇదే ప్రథమం. శ్రీ కాకోడ్కర్ కనిపించకుండాపోయి ఇప్పటికి 18 రోజులయింది.

కుటుంబ నియంత్రణ వారోత్సవం రేపే ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16

కుటుంబ నియంత్రణ అవశ్యకతను గురించి, ప్రాముఖ్యాన్ని గురించి ప్రజలకు తెలియ చేసేందుకూ, కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి బహుళ ప్రచారం కల్పించేందుకుగాను ఈ నెల 18వ తేదీ నుంచి దేశంలో అన్ని ప్రాంతాలలోనూ కుటుంబనియంత్రణ వారోత్సవం నిర్వహిస్తారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని పలప్రదం చెయ్యడం ఎంత అవసరమో వివరిస్తారు.

తక్కువ ఆదాయం వచ్చే వర్గాలవారికీ, గ్రామప్రజలకూ కుటుంబ నియంత్రణకు సంబంధించిన వివిధ విషయాలు తెలియ చేయటంపట్ల ఎక్కువ శ్రద్ధ వహిస్తారు. వివిధ ప్రాంతాల ప్రజలలో కుటుంబనియంత్రణకు సంబంధించిన ఆధునికశాస్త్ర పరిజ్ఞానం కలిగించే నిమిత్తం పునశ్చరణ తరగతులు ఏర్పాటు చెయ్యడంతోపాటు స్త్రీపురుషులకు సంతానం కలగకుండా ఉండేందుకు శస్త్రచికిత్స చెయ్యడానికి వివిధ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. గర్భనిరోధానికి లూప్ అనే క్రొత్త ప్లాస్టిక్ సాధనం ఇంకా ఎక్కువ మంది మహిళలు ఉపయోగించేందుకు ప్రోత్సహిస్తారు. అన్ని జిల్లా కేంద్రాలకు వీటిని సరఫరా చెయ్యడం జరుగుతుంది.

జమ్ము-కాశ్మీర్‌లో రైల్వే లైను ఏర్పాటు

కలకత్తా, డిసెంబర్ 16 (పి.టి.ఐ)

జమ్ము-కాశ్మీర్ రాష్ట్రంలో ఈ నెలాఖరులోగా రైల్వే లైను ఏర్పడనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ నేడు ఇక్కడ పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

పఠాన్‌కోటతో అఖనూర్ రైల్వే లైను ఇప్పుడు జమ్ము వరకు పొడిగించారు.

విశాఖపట్నంలో నేపాల్ రాజుకు ఘనస్వాగతం

విశాఖపట్నం, డిసెంబర్ 16 (పి.టి.ఐ. యు.ఎన్.ఐ)

నేపాల్ రాజు మహేంద్ర, రాణిరత్న నేడు ఇక్కడకు వచ్చినప్పుడు వారికి ఘనస్వాగతం చెప్పారు.

మద్రాసునుండి రాజదంపతులు పయనించిన విమానం ఒకటిన్నరగంట ఆలస్యంగా వచ్చినది.

రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ.కె.కె. నంబియార్, విశాఖపట్నం కలెక్టర్ శ్రీ అబిద్ హుస్సేన్. కలెక్టర్ సతీమణి శ్రీమతి కర్కీహుసేన్ (ఈమె నేపాల్ దేశస్థురాలు), మునిసిపల్ చైర్మన్ శ్రీ టి. ఎస్.ఎస్. రాజు ఇతరులు అనేక మంది విమానాశ్రయంలో రాజదంపతులకు స్వాగతం చెప్పారు.

మళ్ళీ నేటిసాయంత్రమే ఇక్కడినుండి రాజదంపతులు భువనేశ్వర్ వెళ్ళారు.

మద్రాస్‌లో వీడ్కోలు

మద్రాసు:

మద్రాసు రాష్ట్రంలో ఐదు రోజుల పర్యటన అంతరం నేపాల్ రాజు మహేంద్ర, రాణిరత్న నేటి ఉదయం ప్రత్యేక విమానంలో విశాఖపట్నం బయల్దేరారు.

మద్రాసు గవర్నర్ శ్రీ జయరామ రాజ ఒడయార్, ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం ఇతరులు విమానాశ్రయంలో నేపాల్ రాజదంపతులకు వీడ్కోలు చెప్పారు.

జమయతుల్ ఉలేమా సంస్థ కార్యదర్శి మృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (పిటిఐ)

'జమయతుల్ ఉలేమాఇ హింద్' కార్యదర్శి మౌలానా మహమ్మద్ నయీద్ నిన్న రాత్రి ఇక్కడ హృద్రోగంతో మరణించారు.

పాక్ వైఖరి మారని పక్షంలో తాష్కెంట్ చర్చలు నిష్ప్రయోజనం

కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ ప్రకటన

కలకత్తా డిసెంబర్ 16 (యు.ఎస్.ఐ) పి.టి.ఐ)

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ అంగీకరిస్తే తప్ప భారత, పాకిస్తాన్‌లమధ్య శాంతి అస్సాధ్యమనే వైఖరినే అయూబ్ ఖాన్ అవలంబిస్తే తాష్కెంట్‌వద్ద చర్చలు జరిపి ప్రయోజనంలేదని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. యం. సాదిక్ నేడు ఇక్కడ అన్నారు.

అయూబ్ తన వైఖరిని మార్చుకోని పక్షంలో తాష్కెంట్ చర్చలు ఐదు నిముషాలకంటె కొనసాగవని ప్రతిపక్ష విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

అయూబ్ వైఖరి మారుతున్న మాదన లేవీ కనిపించలేదనికూడా ఆయన అన్నారు.

సాయుధులైన పాకిస్తానీ అతిక్రమణ దారులపట్ల కాశ్మీర్ ప్రజలు శత్రుభావాన్ని ప్రదర్శించడంతో, కాశ్మీర్ విషయమై పశ్చిమ దేశాలలో పునరాలోచన ప్రారంభమైనదని ఆయన అన్నారు. కాశ్మీరీలను మభ్యపరచడానికి జరిగే యత్నాలను ఎంతమాత్రమూసహించబోమని కాశ్మీర్ ప్రజలు ప్రపంచానికి చాటిన అనంతరమే ఈ పునరాలోచన జరుగుతున్నదని అన్నారు. కాశ్మీర్ విషయంలో ఆయా దేశాలు తమ విధానాన్ని బహిరంగంగా ప్రకటించినప్పుడు మాత్రమే పరకమైన పునరాలోచన జరిగినదీ విదితంకాగలదని అన్నారు.

గత కొన్ని వారాలుగా దేశంలో వ్యక్తమైన సమైక్యతా భావం, దృఢసంకల్పం హరించిపోకుండా చూడాలని దేశ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేసారు.

బ్రిటన్‌లో భారతీయ సంగీత విద్వాంసుల రికార్డుల విడుదల

లండన్, డిసెంబరు 16

ప్రాక్ పశ్చిమ సంగీతాలను సమన్వయం చేయడానికి ప్రయత్నించుతున్న నలుగురు భారతీయ సంగీత విద్వాంసులు చాలా నేపు వినిపించేతమ మొదటి రికార్డును త్వరలో విడుదల చేయనున్నారు ఈగ్రూప్ పేరుజాన్ మేయర్ క్విన్‌టెట్ కలకత్తా వయలిన్‌స్ట్ జాన్ మేయర్ దీనికి నాయకుడు ఈనలుగురు భారతీయ సంగీత విద్వాంసులూ బ్రిటన్‌లో ఉంటున్నారు శ్రీ జాన్ మేయర్ "ఒకే రూపంలో పాశ్చాత్య పశ్చిమసంగీతాలను సంయోజనం చెయ్యాలని చాలకాలం నేపు వినిపించే యీ రికార్డుతో నాలజ్ఞాన్ని కొంత సాధించినాము" అని అన్నారు.

"శాస్త్రీయమైన రాగాలను ఈ రికార్డులో జాలితా సమన్వయం చేశాము. ఈ రికార్డు సంగీతంతో జాన్ మేయర్, తో హారియట్‌ల సంగీతం సమన్వయమైనది.

రాయల్ లివర్‌పూల్ ఫిల్‌హార్మోనిక్ ఆర్కెస్ట్రాల వయలిన్‌స్ట్ జాన్ మేయర్ లండన్‌లోని రాయల్ అకాడమీ ఆఫ్ మ్యూజిక్‌లో శిక్షణ పొందినారు ఈ జట్టులోని ఇతరసంగీతవిద్వాంసులు దివాన్ మోతిహార్ (ఢిల్లీ) ఈరికార్డులో సితార్ వాయిస్తారు. చంద్రహాస్ పైగాంకర్ తుంబురా(స్వస్థలం బొంబాయి లండన్‌లో పర్యాణ సౌకర్యాల సంస్థను నిర్వహిస్తున్నారు) కేశవ్ పాతేద్రమ్మర్ (స్వస్థలంబొంబాయి)సురేంద్ర కామత్ ఫ్లూటు వాయిస్తారు. (స్వస్థలం మైసూరు.)

మద్రాసులో ప్రఖ్యాత వయొలినిస్టు కచేరీ

మద్రాసు, డిసెంబర్ 16

నగరంలోని పాశ్చాత్య సంగీత ప్రియులు ఒక అపూర్వ సంగీత కచేరీకి హాజరయారు. మంగళవారం రాత్రి రాజా అన్నామలై హాలులో ఈ కచేరీని మద్రాస్ మ్యూజికల్ అసోసియేషన్, అమెరికా సమాచార కార్యాలయం కలిసి ఏర్పాటు చేశాయి.

వయొలిన్ వాయించడంలో గొప్ప పేరున్న అమెరికన్ యువకుడు సోలోయిస్టు జూలియన్ ఓలెబెస్కీ అమెరికా, దక్షిణ అమెరికా, దూరప్రాచ్యాలలో చాలా కచేరీలు చేశారు. వాటిలో ఆయన మిక్కిలి ఖ్యాతి సంపాదించారు.

ఇండియాలో ఆయన కచేరీలు చేయడానికి ఇదే ప్రథమం. కష్టమైన అనేక పాటలను ఆయన అతి సునాయాసంగా రమ్యంగా వాయించారు.

వాటిలో జాక్ చాకోన్ అనే గీతం ఒకటి. పాటకుని శక్తినంతా పరీక్షచేసే పాట ఇది.

ఎస్టెల్లా కెర్సెన్‌బామ్ అనే ఆమె ఆయనకు పక్క వాద్యంగా వియానో వాయించారు.

వీరుభయులూ, కచేరీ చివరిభాగంలో చిన్నచిన్న పాటలు పాడి, సభాసదులను చాలా మెప్పించారు.

ఈ నెలలోనే వారు ఢిల్లీ, బొంబాయిలో కూడా కచేరీలు చేస్తారు.

రక్షణనిధికి నగర తపాలా సిబ్బంది ఐదువేల విరాళం

హైదరాబాద్, డిసెంబర్ 16 (పిటిఐ)

హైదరాబాదు జనరల్ పోస్టాఫీసు దాని అనుబంధ పబ్ ఆఫీసులలో పని చేసే సిబ్బంది ఒక రోజు వేతనం 5,240-15 రూపాయల మొత్తాన్ని జాతీయ రక్షణనిధికి విరాళం ఇచ్చారు.

హైదరాబాదు జనరల్ పోస్టాఫీసు ఆవరణలో ఈ ఉదయం జరిగిన సభలో తపాలాశాఖాధికారులు ఈ మొత్తానికి చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి అందచేసారు.

ఆంధ్రసర్కిల్ తంతి తపాలాశాఖ ఉద్యోగులు ఈ మొత్తంతో కలుపుకొని రక్షణనిధికి 5వేలరూపాయల విరాళం యిచ్చారు.

చంద్రమండల యాత్రలో మరోఘట్టం అధిగమనం

జెమినీ నౌకల సంగమంపై జాన్సన్ హర్షం

వాషింగ్టన్, డిసెంబర్ 16 (రాయిటర్)

రెండు రోదసీ నౌకలు అంతరిక్షంలో కలుసుకోవటం, చంద్రమండలం చేరటానికి మరో మెట్టుపైకెక్కినట్లని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నిన్న ఇక్కడ అన్నారు. ఈ విజయం ఒక్క అమెరికాకే లేదు. ప్రపంచ మానవకోటికే ఘన విజయమని జాన్సన్ చెప్పారు.

పసిఫిక్ మహాసముద్రంపైన అంతరిక్షంలో జెమినీ-6; జెమినీ-7 రోదసీ నౌకలు జరిపిన చరిత్రాత్మక సమాగమము మానవచరిత్రలోకల్లా అమోఘమైన సాహస చర్య అని శాస్త్రజ్ఞులు అన్నారు.

ప్రథమంలో ఒకరికొకరు 120 అడుగుల దూరంలో ప్రదక్షిణలు చేస్తున్నా, తర్వాత ఒకరికొకరు 20 అడుగుల దూరంలోనే అంతరిక్షంలో తిరుగుతున్నారు.

రెండు రోదసీ నౌకలు గంటకు 17,500 మైళ్ళ వేగంతో భూప్రదక్షిణం చేస్తున్నా, అవి ఒకటి నొకటి కలుసుకొన్నప్పుడు గంటకు 2 మైళ్ళ వేగంతో ప్రయాణం చేసాయి.

జెమినీ-7 గత 11 రోజులుగా అంతరిక్షంలో తిరుగుతూ ఉంది. జెమినీ-6 నిన్నటే అంతరిక్షం చేరుకొని అక్కడ అనుకొన్న ప్రకారం వివిధ విన్యాసాలను చేస్తోంది.

అంతకుముందు రెండుసార్లు విఫలమైన జెమినీ-6 ప్రయోగం, మూడోసారి విజయవంతమయింది.

భవిష్యత్‌లో రెండు రోదసీ నౌకలు అంతరిక్షంలో ఏకంకావటానికి ఒక దానిలోనుండి మరో దానిలోనికి మనుష్యులు రాకపోకలు జరుపటానికి అమెరికా ప్రయత్నం చేయటానికి అవకాశం లేకపోలేదని తెలుస్తోంది.

చంద్రమండలం వెళ్లే రోదసీ యాత్రికుడు, అవసరమైతే అంతరిక్షంలోని రోదసీ నౌకనుచేరుకోటానికి కూడా నిన్నటి ప్రయోగం ఉపకరిస్తుంది.

జెమినీ-6లో ఉన్న వాల్టర్ స్కిర్రా టాం స్టాఫర్డ్‌లకు జెమినీ-7 చేరుకోటానికి 6 గంటలు పట్టింది. ఒకరికొకరు 10 అడుగుల చేరువలో ప్రయాణం చేస్తూ భూప్రదక్షిణ చేస్తున్నారు. ఉభయ రోదసీ నౌకలలోని వారు ఒకరినొకరు చూచుకొంటూ, రేడియోద్వారా సంభాషణలు జరుపుకొంటున్నారు.

స్వల్పకాలిక కోర్సులు పూర్తిచేసినవారికి ప్రమోషనులు

పశుసంవర్ధక శాఖ సిబ్బందికి డైరెక్టర్ హామీ

హైదరాబాద్, డిసెంబర్ 16 (ఎ. ఎస్. ఎస్.)

పశువైద్య, పశుసంవర్ధకశాఖకు చెందిన ఉద్యోగులు స్వల్పకాలిక శిక్షణ పూర్తిచేసిన తర్వాత వారికి ఉన్నత పదవులు పొందడానికి ప్రమోషన్ అవకాశాలను కల్పించడం జరుగుతుందని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ డాక్టర్ సి. కృష్ణారావు హామీయిచ్చారు. వీరాంపేటలోని పశువైద్య పశుపాలనాశాఖ సిబ్బంది సంఘ సమావేశంలో డాక్టర్ కృష్ణారావు ప్రసంగిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. సమావేశానికి శాసనసభ్యుడు శ్రీ జి. సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

డాక్టర్ రావు తమ ప్రసంగంలో పశుసంవర్ధకశాఖ సిబ్బందికి వేతనాలు నిర్ణయించడంలోను, వారి వేతనాల స్కేళ్ల సవరించడంలోను కొంత అన్యాయం జరిగిందన్న అభిప్రాయాన్ని వెల్లడించారు.

సమావేశంలో శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ ఈ శాఖ డైరెక్టర్ పదవికి ఒక సాంకేతిక నిపుణుని నియమించినందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఐ.ఎన్.టి.యు.సి సహాయ సహకారాలు వుండగలవని డైరెక్టర్ డాక్టర్ కృష్ణారావుకు ఆయనహామీ యిచ్చారు.

సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ యం, నవాజ్ ఖాన్ సంయుక్త కార్యదర్శి శ్రీ తళ్ళజల్ హుస్సేన్ ప్రభృతులు ఉపన్యసించారు. శ్రీ సజాద్ ఖీర్జా వందన సమర్పణ చేసారు.

గుంటూరులో మరో బ్యాంకు ఏర్పాటు

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, డిసెంబర్ 16

బ్యాంకింగ్ అలవాటు వ్యక్తికేగాక, దేశ భవిష్యత్తు దృష్ట్యాకూడా వాంఛనీయమనీ ఆంధ్రప్రదేశ్‌లో ఇది ఎక్కువ కావాలని, బ్యాంకుల పటిష్ఠతమీదనే దేశ ఆర్థిక పటిష్ఠత ఆధారపడి ఉందన్న సత్యాన్ని విస్మరించరాదని చేబ్రోలు హనుమయ్య ఇటీవల ఇక్కడ చెప్పారు.

యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు శాఖకు ప్రారంభోత్సవం జరుపుతూ హనుమయ్య పై విధంగా అన్నారు. ఈ సందర్భంలో ఏర్పాటైన సభకు శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

బ్యాంకు జనరల్ మేనేజర్ బ్యాంకు వివరాలను తెలియ జేశారు. బ్రాంచి మేనేజరు శ్రీ సి. శ్యామసుందరరావు వందన సమర్పణ చేశారు.

ఆహారంకోసం సాగర తలాల అన్వేషణ: ఎర్నాకులంలో పరిశోధనలు

ఇండియాలో వాతావరణ పరిశోధన రంగంలో కేరళ రాష్ట్రంలోని తుంబా ఎలా ముఖ్యభూమిక నిర్వహిస్తున్నదో సముద్రగర్భ పరిశోధన రంగంలో ఎర్నాకులం కూడా అట్టి భూమికనే నిర్వహిస్తున్నది ఈ రెండు కేంద్రాలు పర్యావరణంలోని శాస్త్రజ్ఞులను ఆకర్షిస్తున్నాయి అంతర్జాతీయసహకారరంగంలో ఈ రెండూ గొప్ప దృష్టాంతాలు.

సుమారు 20 అంతర్జాతీయ నౌకలు ఎర్నాకులం నగరం తాలూకు కొచ్చిన్‌లో ఉన్నాయి వీటిలో చాలుఅమెరికన్ నౌకలున్నాయి ఇజ్రాయేల్. స్వీడన్, ఫిన్లాండ్, బ్రిటన్ పశ్చిమ జర్మనీ సోవియట్ రష్యా జపాన్ అమెరికా దేశాల శాస్త్రజ్ఞులు ఈ నగరంలోనిపరిశోధనా సంస్థలను సందర్శించారు.

ఎర్నాకులంలోని హిందూ మహాసముద్ర జీవశాస్త్ర కేంద్రం (ఐ.ఓ.బి.సి) లో సాగర పరిశోధన కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఈ కేంద్రంలో సముద్రంలో జీవ పరిశోధన జరుగుతున్నది. ఈ పరిశోధనద్వారా ఈ ప్రాంతంలో చేపలు ఎక్కడ విస్తారంగా దొరుకుతాయో కనిపెట్టవచ్చు.

1962లో ఈ కేంద్రం స్థాపించబడింది. హిందూ మహాసముద్ర అంతర్జాతీయ పరిశోధన కార్యక్రమం (ఐ ఐ.ఓ.ఇ)లో పాల్గొంటున్న నౌకలు సేకరించే సాగర జీవ నమూనాలను ఈ కేంద్రంలో భద్రపరచి, పరిశీలిస్తారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఇలాంటి పరిశోధన కేంద్రం స్థాపించటం ఇది మొదటిపాలి. భారతజాతీయసాగర పరిశోధనసంస్థ కార్యదర్శి డాక్టర్ ఎన్. కె. పణిక్కర్, ప్రస్తుతం హార్వర్డ్ యూనివర్శిటీ జనాభా లెక్కల పరిశీలన కేంద్రం ప్రధానాధికారిగా ఉంటున్న అమెరికన్ శాస్త్రజ్ఞుడు డాక్టర్ రోబర్ రెవిల్ మధ్య ఒక సందర్భంలో జరిగిన సంభాషణ ఫలితంగా ఈ పరిశోధన కేంద్రం అవతరించింది.

ఈకార్యక్రమాన్ని ఇండియా విజ్ఞాన శాస్త్ర, పారిశ్రామిక పరిశోధన సంస్థ వారు నడుపుతున్నారు. హిందూ మహాసముద్ర అంతర్జాతీయ పరిశోధన కార్యక్రమంలో భాగంఇది. విద్య, విజ్ఞాన, సాంస్కృతిక సంఘం (యునెస్కో)ఆధ్వర్యాన నిర్వహించబడుతున్న ఈ పరిశోధనలో అనేక దేశాలు పాల్గొంటాయి.

హిందూ మహాసముద్ర జీవ శాస్త్ర కేంద్రం కొత్త డ్యూరేటరుగా డాక్టర్ జాన్ హెన్సన్‌ని యునెస్కో నియమించింది. 1968 ఫిబ్రవరి మొదలు 1965 ఫిబ్రవరివరకు ఈ పదవిలోఉన్న డాక్టర్ హెన్సన్ ప్లాంక్టన్ (సముద్ర జీవకోటి) సాగ్రింగువని ప్రారంభించడానికి తోడ్పడారు. ఇప్పుడు ఆ పదవిలో లాజోలా (కాలిఫోర్నియా)లోని స్క్రిప్స్ సాగర శాస్త్ర సంస్థ కాలూకు డాక్టర్ ఎడ్వర్డ్ బ్రిటన్ వాస్తారు.

ఐ. ఓ. బి. సి. లో ఈ క్యూరేటరు కాక ఒక ముఖ్య సైంటిస్టు. ముగ్గురు సీనియర్ సైంటిస్టులు, 16 మంది సార్టర్లు ఉన్నారు. ఇంతవరకు ఈ కేంద్రానికి 1800 బాలా వచ్చిచేరాయి. ఇంకా 1967లో ఈ పరిశోధన కార్యక్రమం పూర్తయ్యేనాటికి మరొక వెయ్యి నమూనాలు చేరగలవనుకొంటున్నారు.

సముద్రంలోని జీవకోటికి సంబంధించిన 1800 నమూనాలలో 1100నమూనాలను అప్పుడే 67 వర్గాలుగా విభజించారు. అయితే ఇలా వర్గీకరించటమనేది ప్రాథమిక చర్య మాత్రమే. తరువాత వీటిని పర్యవేక్షణ వ్యాప్తంగా శాస్త్ర నిపుణులు పరిశోధనలు చేస్తారు. వర్గీకరించబడిన ఈ నమూనాలను వాటి గుణ పరిశీలన నిమిత్తం ఇండియాలోనూ, ఇతర దేశాలలోనూ 40 మంది నిపుణులకు పంపుతారు.

డాక్టర్ హాన్సన్, ఈ కేంద్రం ముఖ్య సైంటిస్టు. ఎర్నాకులంలోని కేంద్రీ మత్స్యశాఖ డైరక్టరు అగు డాక్టర్ ఆర్.రఘుప్రసాద్ అమెరికాలోని న్యూత్సోనియన్ ఇన్‌స్టిట్యూటుసందర్శించి అక్కడ జరిగే కార్యకలాపాలను పరిశీలించారు. తత్ఫలితంగా సాగర జీవకోటిని గుర్తుపట్టటానికి తోడ్పడే సమాచారనిలయం ఈ ఇన్‌స్టిట్యూటు ఎర్నాకులం కేంద్రం మధ్య జరిగింది.

ఇండియా, తదితర దేశాలనుంచి వచ్చే శాస్త్రజ్ఞులకు ఎర్నాకులం కేంద్రంలో లేబరేటరీ పాఠశాలను నడుపుతున్నారు. భారతీయ పరిశోధన విద్యార్థులు నల్గురు ప్రస్తుతం సాగర గర్భ జీవశాస్త్ర, రసాయన సమస్యలుగురించి పరిశోధనలు జరుపుతున్నారు.

క్లుప్తంగా చెప్పాలంటే ఈ కేంద్రంలో ఈ క్రింది పనులు జరుగుతున్నాయి: (1) అంతర్జాతీయ కార్యక్రమంక్రింద సేకరించిన సముద్ర జీవకోటి నమూనాలను భద్రపరచటం (2) ఈ నమూనాలను జీవశాస్త్ర రీత్యా వర్గీకరించటం (3) వర్గీకరించబడిన ఈ నమూనాలను ఈ కేంద్రంలోగానీ, ఏదేశాలలోగానీ పరిశీలించటం (4) వీటి పట్టీ చార్టులు, అట్లాసులు, తదితర సమాచారం తయారుచేసి ప్రకటించటం. (5) నిపుణుల శిక్షణ (6) హిందూ మహాసముద్ర జీవ పదార్థాలకు సంబంధించిన పరిశోధనలు చేయటం.

ఇలాంటి పరిశోధన కేంద్రంవల్ల

వాణిజ్యభూమి

మద్రాసుస్టాక్ మార్కెట్‌లో రేయాన్స్ వాటాలకే పరిమితమైన వ్యాపారం

మద్రాస్, డిసెంబర్ 16

నేడు మద్రాసుస్టాక్ ఎక్స్ఛేంజిలో టెక్‌స్టయిల్స్ జాబితాలోని రేయాన్స్ కంపెనీల వాటాలకే నేడు మొత్తం మీద వ్యాపారం పరిమితమైంది.

టెక్‌స్టయిల్స్‌లో మధుర మిల్స్ వాటాలలో స్వల్పంగా ముగింపు ధరల స్థాయిలో లేదాలుజరిగాయి. కాని ఇండియా విస్కోజ్ వాటాలధర ఒక రూపాయిత్రగ్గి నేడు మారింది. తిరువాన్కూరు రేయాన్స్ వాటాల ధర మాత్రం 15 పైసలు పెరిగింది.

మిగిలిన అన్ని కంపెనీల వాటాలలోనూ వ్యాపారంనిష్క్రియంచేయబడింది.

ముగింపు ధరలు (డిసెంబర్ 16)

హాయిదా జాబితా:-

దక్కన్ సుగర్స్ 8-59, ఫ్లూ మౌంటెన్స్ 2-10, కాంధిన్ మలబార్ 5-75, కన్సాలిడేటెడ్ కాఫీ 26-50, కొత్తార్ లానీవ్యాలీ 8-10; పెరియకర మలై 3-45; లక్ష్మి 177-00; మధుర 33-25; సౌత్ ఇండియా విస్కోజ్ 7-00, తిరువాన్కూరు రేయాన్స్ 12-10; అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-20; అశోక్ లీల్యాండ్స్ 5-85; బాల్మియా సిమెంట్ 12-00; ఇండియా సిమెంట్ 4-75; మెట్టూరు కెమికల్స్ 11-05.

నగదు జాబితా, సెక్యూరిటీలు:-

భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985) 98-00, (1986) 99-90; మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 పావు శాతం (1970) 92-60, (1972) 88-50; 4 న్నరశాతం(1974) 87-50.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 143-00, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 187-00, పంజాబ్ నేషనల్ బ్యాంకు 19-47.

మగ్గు:-ఆంధ్రా 10-70, కావేరి 86-00, ఇ.ఐ.డి. 26-65, కె. పి. డి. 21-50, మైసూర్ 16-25.

రబ్బర్ :-కైలాస్ 4-43, మలంకరా 16-87, రాజగిరి 24-75, కైకుందం 34-20.

టీ:-దేవషోలా 23-50, హైరేంజ్ జూరియా 13-12, హైలాండ్ 14-92, బాన్‌సుల్ 26-15, పార్క్‌సైడ్ 23-72. పీర్‌మెడ్ 23-00, యునైటెడ్ నీలగిరి 18-37.

కాఫీ:- కాఫీ ల్యాండ్స్ 16-90, రాతేంద్ర 11-75.

టెక్‌స్టయిల్స్:-బెంగుళూరువులెన్స్ 245-00, బకింగ్‌హామ్స్ 235-00, కోయంబత్తూరు కాటన్ 145-00; కోయంబత్తూరు వయోనీర్ 185-00; ధనలక్ష్మి 172-00; మెట్టూరు 188-00. ప్రీమియర్ 248-00;రాజలక్ష్మి 73-00 వాసంత 212-00; వేంకటేశ 134-00.

సిమెంట్స్:-ఒరిస్సా 10-30.

కెమికల్స్:- ఫ్యాక్ట్స్ 3-98; తిరువాన్కూరు కెమికల్స్ 18-12.

ట్రాన్స్పోర్ట్:- స్టాండర్డ్ మోటార్స్ 10-00; ట్యూబ్ ఇన్వెస్ట్ మెంట్ 168-00.

మిశ్రమజాబితా:- బిన్నీ 257-00; కార్బొరండమ్ 174-00. మద్రాసు రబ్బర్ 6-20; ప్యారికన్వెక్షనరి 2-52; రాలీ ఇండియా 111-00; టెక్స్ టూల్స్ 95-00; యునైటెడ్ బ్రెవెరిస్ 18-12; వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్స్ 165-00.

నూనెగింజల మార్కెట్

బొంబాయి, డిసెంబర్ 16

బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో నేడు ధరలు మరింత పెరిగాయి. హెచ్చు స్థాయిలో ప్రారంభమైన అముదాల ధర మరింత పెరిగింది. మొత్తంమీద అముదాలలో 4 వేల బ్యాండీల వ్యాపారం జరిగింది.

అముదాలు (ఏప్రిల్) ప్రారంభధర 102-50 కనిష్టధర 102-12. గరిష్టధర 108-67, ముగింపు ధర 102-62.

వేరుసెనగ రెడీ 75-25, వేరుసెనగ నూనె రెడీ 82-60, అవిసెలు (ఏప్రిల్) 119-50

హైదరాబాద్, డిసెంబరు 16

రెడీ ధరలు:- అముదాలు 114-00 అముదం 24-50, వేరుసెనగ 129-00 వేరుసెనగనూనె 82-75, వేరుసెనగకేకు 85-25.

యూనిట్ రేటు

బొంబాయి, డిసెంబరు 16

రేపటి రోజున (17 వతేదీ) యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు:

అమ్మకపురేటు 10-15, తిరిగి కొనుగోలురేటు 10-00.

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాదు, డిసెంబరు 16

ఈ వారంలో నేటికి వాలుగవ రోజు నేడు కూడా హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం ఎమీ జరగక అన్ని కంపెనీల వాటాల ధరల వద్దనే స్థిరంగా ఉన్నాయి.

ఆర్డినరీ వాటాలజాబితా:-

టెక్‌స్టయిల్స్: ఆజమ్‌జాహి44-00 డి.బి.ఆర్. 72-00, ఎమ్. ఎస్. కె. 1-37. సిర్‌సిల్క్ 4-67. ఉస్మాన్ షాహి 44-00. మార్కర్లక్ష్మి 10-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00, పెన్‌గన్ టెక్‌స్టయిల్స్ 100-00, తెలంగాణా స్పిన్నింగ్ 10-00.

ఇంజనీరింగ్స్:-ఆంధ్రాభాండ్రి10-00 అల్విన్ మెటల్స్ 10-25, హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ 20-00, హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ కొంతభాగం చెల్లించినది 7-50.

కెమికల్స్:-బయోకెమికల్ అండ్ సింథెటిక్స్ 4-40, కోరమండల్ ఫెర్టిలైజర్స్ 10-12.

మిశ్రమజాబితా: హైదరాబాదు కోల్డ్ స్టోర్ 6-75, ఆస్బెస్టాస్ సిమెంట్ 40-00వన్యమ్‌సిమెంట్ 100-00పోటరీస్ 12-00, ఇండియన్ డెటోనేటర్స్ 100-00, ఇండియన్ డెటోనేటర్స్ కొంతభాగం చెల్లించినది 50-00,ఆటో ఫిన్ లిమిటెడ్ 48-50, సిర్పూర్ పేపర్ 11-00, నిజామ్ సుగర్ 58-40.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 88-00, 4 3\4శాతం(1974) 88-00, 4 1\4 శాతం (1970) 88-50 (1972) 88-00, 4 శాతం (1967) 94-00, (1969) 94-00, 1971) 86-00, 5 1\4 శాతం (1976)93-00

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1-4 శాతం (1970) 92-00 4 3-4 శాతం (1975) 94-00,5శాతం (1976) 98-00.

డిబెంచర్లు:- తుంగభద్ర ఇండస్ట్రీస్ 7 శాతం 900-00.

ప్రిఫరెన్స్‌వాటాల జాబితా:-

నిజామ్‌సుగర్ 5 శాతం 18-75, నిజామ్‌సుగర్ 4 శాతం 15-00 సిర్పూర్ పేపర్ 6 శాతం 82-76. వజీర్ సుల్తాన్ 7 శాతం 87-00, వన్యమ్‌సిమెంట్స్ 9.3 శాతం 10-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.5శాతం100-0 మార్కర్లక్ష్మి 9.3 శాతం 10-00. పెన్‌గన్ టెక్‌స్టయిల్స్ 9.5 శాతం 10-00 తెలంగాణా స్పిన్నింగ్ 9.3శాతం,10-0

రైల్వేలు:- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00, ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 220-00.

ప్రత్తి మార్కెట్

బొంబాయి, డిసెంబర్ 16

బొంబాయి ప్రత్తి వాయిదా మార్కెట్‌లో ధరలు నేడు మరింత పెరిగాయి. మొత్తంమీద 8వేల బేళ్ళవ్యాపారంజరిగి ధోరణి విదానంగా ఉంది.

ఐ.సి.సి. విదర్భ ఎమ్.పి. పిర్‌వార్ (మార్చి)ప్రారంభధర 894-00గరిష్టధర 897-25 ముగింపుధర 896-00

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా, డిసెంబర్ 16

నేడు కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం విస్తృతంగా జరగకపోయిన వ్యాపారం వాతావరణం చాలా మెరుగుగా ఉంది. అమెరికానుండి మరో 35 కోట్ల రూపాయల రుణానికి సంబంధించిన ఒప్పందాలపై సంతకాలు జరగడం, జూట్స్-అయాల్ సంయుక్త ప్రకటనలో ఇండియా-పాకిస్తాన్ వివాదాల శాంతియుతపరిష్కారానికి జరగవలసిన కృషిపై వ్యక్తంచేయబడిన ఆశాభావం ఈ రోజుకి కొంతవరకు బాగా దమిత్యాయి.

ముగింపు ధరలు (డిసెంబర్ 16)

క్లియర్డ్ సెక్యూరిటీలు :-

టిస్కా జనవరి 21-37; డన్‌లప్ రబ్బర్ 20-50; గెస్టకీన్ విలియమ్స్ 16-31; హిందుస్తాన్ మోటార్స్ 14-00; హౌరా జనవరి 11-94; ఇండియన్ అల్యూమినియమ్స్ 24-50, ఇండియన్ కాపర్ 2-64, కె. కె. కాటన్స్ 6-00;ఇండియన్ బర్న్ 22-44, తైపూర్ ఉర్యోగ్ 9-25, తేళోహామ్ ఇండస్ట్రీస్ 18-69, టరియంట్ పేపర్ 26-00, రోహ్‌టాస్ ఇండస్ట్రీస్ 7-19 ఒరిస్సా సిమెంట్స్10-06, టెక్ స్టయిల్ మెషినరి 20-00.

వాన్‌క్లియర్డ్ సెక్యూరిటీలు :-

8 శాతం (1986) 54-20, 8 1-4 శాతం (1974) 89-50, 4 శాతం (1969) 98-40, 4 1-4 శాతం 96-35: 4 3\4శాతంతూర్పుప్రదేశ్ 1976 88-00;5న్నరశాతంఉత్తరప్రదేశ్ 1977) 89-50. నేషనల్ డిఫెన్స్ బంగారం బాండ్లు(1980)87-50(10 గ్రాములు)

రైల్వేలు:-ఆరా-పా సరాం82-75

కాటన్స్ - భారత్ కామర్స్ 18-21, కౌరియా 17-50.

బొగ్గు:-సెలెక్టెడ్ సబ్గ్రామ్ 104-00

జనపనార:- బర్నాగూర్ 185-00, డల్హౌసీ 87-00, డెల్టా 88-00. గౌరీపూర్ 14-44, కామర్‌హట్టి 108-00, లారెన్స్ 90-00, న్యూ సెంట్రల్ 5-81 యూనియన్ 87-50.

కెమికల్:-ఆల్కాలీ 27-94.

ఎలెక్ట్రిక్:-కలకత్తా 14-12.

ఇంజనీరింగ్స్:- భారత్ బాల్ బేరింగ్ 7-66 టెల్కో 28-00,బ్రిటానియా7-56 మెషినరి మాన్యుఫ్యాక్చర్స్ 18-75, మార్షల్స్ 2-94.

ఇన్సురెన్స్:- న్యూ ఏషియాటిక్ 5-00,

మిశ్రమ జాబితా:- ఎయి స్వేస్ ఇండియా 3-81 అల్యూమినియమ్ కార్పొరేషన్ 9-19, అసోసియేటెడ్ స్యాటకీ 15-00, బాల్మర్ లారి151-00, బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ 6-61, భారతనిధి 4-31. క్లైవ్‌రో ఇన్వెస్ట్‌మెంట్స్ 7-87, ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ 11-75, గుడ్ ఇయర్ ఇండియా 15-44, హిందుస్తాన్ అల్యూమినియమ్ 12-06, జాకెజిన్ 69-00, కె. కె. సింథటిక్స్ 10-87, మార్టిన్‌బర్న్ 21-31, మెటల్ డిస్ట్రిబ్యూటర్స్ 6-62. విలిప్స్‌కార్బన్ 9-81 ఎస్.ఎస్. డంకన్ 8-12 యూనివర్సల్ కేబుల్ 8-56. ఫిలిప్స్ ఇండియా 21-54. యూనియన్ కార్బైడ్ 20-81.

ఆయిల్ షేర్లు:- ఇండో బర్మా 10-75.

పేపర్ మిల్స్:- స్టార్ పేపర్స్ 7-94, శేషశాయి, 4-90, టిటాగడ్ 8-75.

పిప్పింగ్ :- ఇండియా స్టీమ్ షిప్ 5-19,

సుగర్స్:- బలరామ్‌పూర్ 2-37.

టీ:- ఎల్లెన్‌బారీ 160-00, గ్రాబ్ 3-62.

ఫ్రిఫరెన్స్ వాటాలు :-

స్టార్‌పేపర్స్ 92-00.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి, డిసెంబరు 16

ముగింపు ధరలు (డిసెంబర్ 16)

స్టీల్స్:- టాటా ఆర్డినరి 135-00; ఇండియన్ బర్న్ 2-52.

టెక్‌స్టయిల్స్:- బొంబాయి డైయింగ్ 50-20; సెంటల్ ఇండియా 40-00; సెంచరి 473-50; ఇండియా యునైటెడ్ ఆర్డినరి 6-20; ఇండియా యునైటెడ్ వాయిదా 084; కోహినూర్ 288-00; స్టాండర్డ్ 329-00; స్వదేశి 179-50;

మిశ్రమజాబితా:-

అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ146-00 బేలాపూర్ సుగర్ 164-00;బొంబాయి బర్మా (పాతది) 39-25, బొంబాయి పెట్రోల్ 1-40; ఇండియా కాపర్ 2-28; నేషనల్ రేయాన్స్ 856-00; హిందుస్తాన్ మోటార్స్ 14-08; ప్రీమియర్ ఆటో 70-50, ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 211-50, సింధియా 11-88. టాటా కెమికల్ 17-16. టాటాలోకోమోటివ్ 196-50,వోల్టాస్ 182-00, ముకుంద్ బర్న్ 12-72, భుటాన్స్ 125-00, టాటా మిల్స్ 36-75, ఒరిస్సా సిమెంట్ 10-04, శివరాజ్‌పూర్ 16-00, టాటాఆయిల్స్ 44-00. వాల్‌చంద్‌నగర్ 145-00, విమ్‌కో 186-50.

నగరమార్కెట్

కె.జయప్రకాశ్ రామ్ అండ్ కంపెనీ

ఫోన్: 41255

100కిలో గ్రాముల తూకం

గురువారం 16-12-1965

పసుపు	100-00	135-00
కందులు	82-00	86-00
ఎర్రకందులు చిం	78-00	80-00
పెసలు	90-00	91-00
మినుములు	79-00	80-00
శనగలు	115-00	155-00
ఉలవలు	62-00	65-00
బెల్లం	43-00	55-00
మిర్చి	182-00	305-00
చింతపండు	150-00	265-00
ఉల్లిగడ్డ	28-00	32-00
గోధుమలు	132-00	140-00
ఎర్రగోధుమలు	115-00	120-00
మక్క గోధుమలు	115-00	120-00
కుసుమలు	103-00	106-00
నువ్వులు	170-00	205-00
యిలాసిపలకులు	128-00	137-00
సేబస్తా	160-00	170-00
అముదాలు	105-00	110-00
ప్రత్తిగింజలు	68-00	71-00
పెద్దకందిపప్పు	115-00	119-00
చిన్నకందిపప్పు	108-00	109-00
మినప పప్పు	95-00	103-00
పెసరపప్పు	114-00	117-00
సరిపెసగపప్పు	110-00	122-00
ధనియాలు	160-00	210-00
చింతలాతికాయ	122-00	131-00
నూనె (10కిలోలు)		82-00

బొంబాయి మార్కెట్

గురువారం, 16-12-1965

పెండి రెడి	812-00
లవంగాలు	390-00
పుదీన	92-00
పాదరసం	9100
కర్పూరం	27-00
మిరియాలు	208-00
కొబ్బరి నూనె	63-75

నూనెగింజలు రెడి

వేరుసెనగ పెద్దవి	75-25
నిజాం	76-50
కోరమాండల్ రెడి	78-50
అవిసె చిన్నవి	63-25
అవిసెనూనె రెడి	27-75
అముదాలు (మద్రాసి)	50-25
అముదాలు పెద్దవి	49-25
వేరుసెనగ నూనె	82-60
అవిసె పెద్దవి రెడి	64-75
అముదం (మొదటి)	24-00
అముదం (రెండవ)	20-75

యుద్ధకాలంలో ఎన్.సి.సి. బహుముఖ కృషి

మేజర్ జనరల్ వీరేందర్ సింగ్ ప్రశంస

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 16

ఇటీవల జరిగిన భారత-పాకిస్తాన్ యుద్ధంలో ఎన్. సి. సి. నిర్వహించిన పాత్ర, చేసిన సేవలవల్ల ఈ దళాలపై ఇదివరకుఉన్న కొద్దిపాటి సందేహాలు కూడా ఇప్పుడు తొలగిపోయాయని ఎన్. సి. సి. డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ వీరేందర్ సింగ్ నేడిక్కడ చెప్పారు.

ఆర్ట్స్‌కాలేజీలో జరిగిన విశ్వవిద్యాలయ ఆచార్యులు ఎన్. సి. సి. అధికారులు. కేడెట్ల సమావేశంలో ప్రసంగిస్తూ దురాక్రమణ జరిగినప్పుడుఅప్పటి కప్పుడు సన్నద్ధంకాగలిగిన సంస్థ ఎన్. సి. సి. అని మేజర్ సింగ్ చెప్పారు.

సరిహద్దు ప్రాంతంలోని వివిధ స్థలాలలోనూ యుద్ధకాలంలో ఎన్. సి. సి. దళాలు కనబరిచిన ధైర్యసాహసాలను, చేసిన ఉత్కృష్టసేవను ఆయన బహుధా ప్రస్తుతించారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్. సి. సి. డైరెక్టర్ ఎయిర్ కమెడోరు కె. చాంద్ స్వాగతం చెప్పారు.

ఆర్ట్స్‌కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎ. శర్మ వందన సమర్పణ చేశారు.

దక్షిణ అమెరికా దేశాలలో లక్షలాది కార్మికుల సమ్మెలు

రియోడి. జనేరో, డిసెంబర్ 16 (యు. ఎస్. ఐ-తాంజుంగ్)

పెరూ, చిలి, బొలీవియా, ఉరుగ్వేలలో సుమారు మూడులక్షలమందికార్మికులు మళ్ళీ సమ్మెచేశారు. తమ వేతనాలు పెంచాలనీ, మరికొన్ని సౌకర్యాలు కల్పించాలనీ ఈ సమ్మెదారులు కోరుతున్నారు.

ఉరుగ్వేలో జీతాలు పెంచాలనీ అదనపు సౌకర్యాలు కల్పించాలనీ, ప్రభుత్వంమరికొన్ని ఆరోగ్య సదుపాయాలు కలుగజేయాలనీ కోరుతూ సుమారు 25 వేలమంది కార్మికులు సమ్మెచేస్తున్నారు. ఈ దేశంలో ఇటీవలనే సుమారు 5 లక్షలమంది కార్మికులు బ్రహ్మాండమైన సమ్మెచేశారు.

పెరూలో సుమారు 16వందల మంది వైద్యశాఖ ఉద్యోగులు అయిదు రోజుల నిరాహార దీక్షను పూనుకొన్నారు.

చిలీలో కూడా వైద్యశాఖ సిబ్బంది సమ్మెచేశారు. విద్యుచ్ఛక్తి కార్మికులు కూడా వీరితో చేరిపోతామని ప్రకటించారు. చిలీలోని ఇతర పరిశ్రమలలో కూడా సమ్మెలు ప్రారంభమవుతున్నాయి.

అర్జెంటైనాలో రవాణా కార్మికుల కేంద్ర సమాఖ్యకూడా సాధారణ సమ్మెకు పిలుపునిచ్చింది.

రష్యాతో పాకిస్తాన్ మైత్రి ఇండియాకు నష్టప్రదం కాదు

సోవియట్ నాయకులు హామీని ఇచ్చినట్టు టి.ఎన్. కౌల్ సూచన

న్యూఢిల్లీ డిసెంబరు 16 (యు.ఎ.ఐ)

రష్యా-పాకిస్తాన్ మైత్రివల్ల ఇండియాకు ఏలాంటి నష్టం కలుగదని రష్యాలో భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ నేడు ఇక్కడ చెప్పారు. వాస్తవానికి ఇది హర్షణీయమేనని ఆయన అన్నారు. ఇటువంటి మైత్రి ఇండియా- రష్యా మైత్రికి ఎట్టి విధంగాను భంగకారి కాజాలదని ఉన్నత సోవియట్ అధికారులు తనకు హామీని ఇచ్చినట్టు శ్రీ కౌల్ చెప్పారు.

సోవియట్ యూనియన్-రష్యన్ భాషల అధ్యయనం అనే విషయాన్ని గురించి శ్రీ కౌల్ హైదరాబాద్‌వద్ద రష్యన్ భాషల అధ్యయన విద్యాసంస్థలో ఉపన్యసించారు.

కామ్కెంట్ సమావేశ కార్యక్రమాలను గురించి సమాలోచనలు జరగడానికి మాత్రమే తానుముఖ్యంగా ప్రస్తుతం ఢిల్లీకి వచ్చినట్టు శ్రీ కౌల్ తెలిపారు.

పాకిస్తాన్‌తో సత్సంబంధాలు ఏర్పరచుకోవడానికి సోవియట్ భూభాగంలో తొలి కృషి జరుగవచ్చునని ఆయన చెప్పారు. ఎందువల్లనంటే భారత-పాకిస్తాన్ పోరాటంలో భారత ప్రభుత్వ దృక్పథాన్ని మొదటి నుండీ రష్యా సమర్థిస్తూంది. అంతేగాక పాకిస్తాన్‌తో గత సంబంధాలను ఉద్రిక్త రహితంగా చేయడానికి కూడా రష్యా యత్నించింది. ఈ సమావేశపు ప్రధానోద్దేశం ఉభయ నాయకులు శాంతియుత వాతావరణంలో భారత పాకిస్తాన్ సంబంధాలను సమగ్రంగా చర్చించుకోవడానికి అవకాశం కల్పించడమే.

"నిండు నమ్మకతో మనం ఈ సమావేశంలో పాల్గొంటున్నాము. ఈ సందర్భంలో రష్యా సమ్మాధ్యాపం చేస్తున్న కృషి ఫలప్రదంకాగలదని ఆశిస్తున్నామని" శ్రీ కౌల్ చెప్పారు.

బ్రిటన్‌తో మరిమూడు దేశాల తెగతెంపులు

అక్రా, డిసెంబరు 16 (రాయిటర్)

రొడీషియా సమస్యపై బ్రిటన్‌తో గల దౌత్య సంబంధాలను నేడు ఘనా మాలి తెగతెంపులు చేసుకొన్నాయి.

నేషనల్ అసెంబ్లీలో ప్రెసిడెంటు డాక్టరు న్క్రామా ఎన్‌క్రుమా రొడీషియా సమస్యపై ఘనా బ్రిటన్‌తో దౌత్య సంబంధాలు రద్దు చేసుకొన్నట్టు నేడు ప్రకటించారు

రొడీషియా వ్యవహారాలలో బ్రిటన్ అవలంబించిన వైఖరికి అసమ్మతి సూచనగా బ్రిటన్‌తో దౌత్య సంబంధాలను నేడు మాలి తెగతెంపులు చేసుకొన్నది.

బ్రిటన్‌తో దౌత్య సంబంధాలను మారిషేనియా రద్దు చేసుకొంది. వ్యతిరేక అరబ్ రిపబ్లిక్ కూడా బ్రిటన్‌తో దౌత్యసంబంధాలు తెగతెంపులు చేసుకోవాలని నిర్ణయించింది.

సంఘర్షణ తమ ప్రాంతంలోనేజరిగినట్లు చైనా బుకాయింపు

టోక్యో, డిసెంబర్ 16 ఎ.పి

ఉత్తర సిక్కిమ్ ప్రాంతంలో భారత సైనికులు తమ భూభాగంలో ప్రవేశించారనడానికి ఎన్నోసాక్ష్యాధారాలు కలవని పెకింగ్ నిన్న ప్రకటించినది.

గత ఆదివారంనాడు జరిగిన సంఘర్షణలో తమ సహాన ఒకరు మాత్రమే మరణించినట్టు నవచైనా వార్తా సంస్థ ప్రచారం చేసింది.

సంఘర్షణ జరిగిన ప్రాంతం తమ భూభాగమే నని భారత సైనికులబందుగురి మృతకళేబరాలు ఇంకా తమ భూభాగంలోనే ఉన్నవని పెకింగ్ బుకాయిస్తున్నది:

టి. టి. కెపై ఆరోపణల విషయంలోదయాభాయ్ పటేల్‌కు ప్రధాని లేఖ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (యు.ఎన్.ఐ)

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారికి వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణలపై దర్యాప్తుచేయాలని కోరుతూ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు కొంతమంది పార్లమెంటు సభ్యులు సమర్పించిన విజ్ఞాపన పత్రాన్ని పురస్కరించుకుని శ్రీ దయాభాయ్ పటేల్ (స్వ)కు ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి లేఖ వ్రాసినట్టు తెలుస్తున్నది.

ఈ ఆరోపణలపై పార్లమెంటులో ప్రధాని ప్రకటన చేయాలని ఇంతకు ముందు శ్రీ దయాభాయ్ పటేల్ కోరారు.

ఆరోపణలపై శ్రీ టి.టి. కృష్ణమాచారి తన అభిప్రాయాలను తెలుపుతారని, దానికోసమే చూస్తున్నానని ప్రధాని తమ లేఖలో పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

జనవరి ఒకటిన కొత్త పైసా నాణెం జారీ

న్యూఢిల్లీ డిసెంబర్ 16 (పిటిఐ)

నూతన సంవత్సరాది నాడు (జనవరి 1) కొత్త పైసా నాణెము అమలులోకి వస్తుంది. ఇది అల్యూమినియం మెగ్నేషియం మిశ్రమ లోహంతో తయారైనది ఈ పైసా నాణెము నలుచదరంగా వుండడమేకాక దీని అంచులు గుండ్రంగా కూడ వుంటాయి.దీని బరువు గ్రామ్‌లో మూడవ వంతు వుంటుంది. ఇప్పుడు చలామణిలో వున్న పైసా నాణెములుకూడ చాదుకలోవుంటాయి.

కాకోడ్కర్ అదృశ్యం పట్ల గోవా ప్రజల ఆందోళన

ప్రధానికి కాంగ్రెస్ కమిటీ ప్రతినిధివర్గం వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (పి.టి.ఐ)

గోవా కాంగ్రెస్‌కమిటి ప్రతినిధి వర్గం ప్రధాన కార్యదర్శి శ్రీ లిగోరియా కార్‌వాల్ హో నాయకత్వంలో నేడు ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకొని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తం కాకోడ్కర్ అదృశ్యంపట్ల గోవాఅంతటా ఆందోళన పడుతున్నారని తెలియజేశారు

ఈ ప్రతినిధివర్గం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ మణియన్‌సుకూడా కలుసుకొంది. రేపుకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌సుకూడా కలుసుకోవచ్చు.

శ్రీ కాకోడ్కర్ గత నవంబర్ 29వ తేదీన బొంబాయిలోని ఒక పైవేటు వసతిగృహంనుంచి అదృశ్యమైపోయారని తెలిసింది.

ఆర్థిక సహాయంపై అమెరికావాగ్దానభంగం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (పిటిఐ)

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో భారతదేశ అభివృద్ధి కార్యక్రమాలకు గాను వాగ్దానంచేసిన యీ మొత్తాలను అమెరికా తప్ప మిగతా దేశాలన్నీ పూర్తిగా కానీ కొంతవరకూ కానీ జభింపజేసారు.

తృతీయ ప్రణాళిక ఆఖరుసంవత్సరమైన 1965-66లో చేపట్టిన కార్యక్రమాల నిర్వహణకుగాను 207 కోట్ల 14 లక్షల రూపాయల రుణసహాయం అందజేయగలనని అమెరికా వాగ్దానం చేసింది. మనకు సహాయంచేయడానికి వాగ్దానంచేసినదేశాలన్నిటిలోకీఅమెరికా వాగ్దానం చేసిన మొత్తం పెద్దది.

భారత పాకిస్తాన్ సంఘర్షణ ఆరంభం కాగానే అమెరికాతో సహాకొన్ని మిత్రదేశాలు తమ సహాయాన్ని నిలిపి వేసాయి. కెనడాకు సహా ఇతర రాజ్యాలు ఇప్పుడు కొంత మొత్తం లభింపచేయడానికి ఏర్పాట్లు చేయగా ఈ విషయంపై అమెరికాతో మాత్రం ఇంతవరకు ఎట్టి ఒప్పందం కుదరలేదు. అయితే ప్రాజెక్టులతో సంబంధంలేని కార్యక్రమాల క్రింద ఎరువులు దిగుమతి చేసుకోవడానికి వీలుగా 5కోట్ల డాలర్ల మేరకు రుణ సహాయం అందజేయనున్నట్టు జాన్సన్ ఇటీవలప్రకటించారు.

రష్యాతో సంబంధాల మెరుగుదలకు నాటో రాజ్యాల ప్రయత్నం

పారిస్, డిసెంబర్ 16 ఎ. ఎఫ్. పి

నాటో సైనిక కూటమి సభ్య రాజ్యాలు సోవియట్ యూనియన్‌తోను, తూర్పు యూరప్ దేశాలతోను సంబంధాలు మెరుగుపరచుకొనదలచినట్టు నాటో రాజ్యాల మంత్రి మండలి సమావేశానంతరం వెలువరచిన ప్రకటనలో వెల్లడైనది.

ఈ రీతిలో తమ ప్రయత్నాలు కొంతవరకు సఫలీకృతమైనాయని నాటో కూటమి సభ్యరాజ్యాల మంత్రులు తమ సంతృప్తిని ప్రకటించారని కూడా ప్రకటన వెల్లడి చేసింది.

నాటో కూటమి సమైక్యత, సంబంధాలను మరింత దృఢతరం చేయాలని, ఉమ్మడి రక్షణకు హామీ కల్పించాలని నాటో మంత్రి మండలి అభిప్రాయపడింది.

జర్మన్ ప్రజల స్వయం నిర్ణయాధికారం ప్రాతిపదికపైనే జర్మన్ సమస్యను పరిష్కరించ వీలుకాగలదని నాటో దేశాల మంత్రులు తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు.

వియత్నామ్ విషయంలో ఎట్టిషరతులు లేకుండా సంప్రతింపులు జరపడానికి అమెరికా సిద్ధంగా ఉందని విదేశాంగ మంత్రి డీన్ రస్క్ చేసిన ప్రకటనపై పునరుక్తం చేశారు.

ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో అణ్వస్త్రాలు వ్యాప్తిజరిగే ప్రమాదం పట్ల తమ ఆందోళన వ్యక్తపరిచారు.

అణ్వస్త్రాలను పంచుకోవడం విషయంపై పరిశీలన జరపడానికి ఏర్పాటు చేసిన 10 మంది సభ్యులుగల ప్రత్యేక కమిటీఅధ్యక్షుని హోదా నాటోకార్యదర్శి మల్టీలాటో బ్రోసియో నివేదిక సమర్పించారనికూడా ప్రకటన తెలియజేస్తున్నది.

మండలి తరువాతి సమావేశం వచ్చే మే నెలాఖరులోగా లేక జూన్‌ప్రారంభంలోనో బ్రసెల్స్‌లో జరగగలదని కూడా ప్రకటన తెలుపుతున్నది.

వైనా విధానాలఫలితంగా ఉత్పన్నమౌతున్న సమస్యలపై ఎప్పటికప్పుడు సమాలోచనలు జరుపుతూ ఉండాలని నాటోమంత్రి మండలి నిర్ణయించింది.

మూడురోజులపాటు జరిగిన మండలి సమావేశం నేడు ముగిసింది.

*మార్కెట్ సిరాలు *బ్లైట్ సిరాలు
*మిక్స్ మరియు మిక్సల్ వండ్ల రసాలు *ఇందువిటా *ఇందుప్లైన్
*ఇందు టాల్క్ *పర్పన్నా
మొదలైన వాటికి
ఆంధ్రప్రదేశ్ ఏకస్వామ్యపు:
శ్రీ పద్మ ట్రేడింగ్ ఏజన్సీస్
హెడ్. ఓ: 1-1-211/5 చిక్కడపల్లి
హైదరాబాద్
మరియు
సికిందరాబాద్
ఆర్-8541

శస్త్రచికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒకవేళ మీరు చిన్న తనములో చెడుగా తిరిగినను లేక వయస్సు దాటిన కారణంగా బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుటవలన రోగము నయముకాక విసుగు చెందిన యెడల ఈదిన మే ప్రఖ్యాతి గాంచిన డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) రాలా విధములైన గుప్త రోగములను నయముచేసిన వారిని కలుసుకొని పోగొట్టుకొన్న శక్తిని ఆరోగ్యమును యౌవనమును మరల 24 గంటలలో పొంది తమ జీవితమును సుఖవంతము చేసుకొనుడు.

నరములయొక్క బలహీనతకు మ

కెనడా నుండి ధాన్యాల దిగుమతికి ఇండియా యత్నం

పి. యల్. 480 పథకంపై చర్చలకు నేడే సుబ్రహ్మణ్యం వాషింగ్టన్ పయనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (యు.ఎన్.ఐ) కొలంబో పథకంక్రింద కెనడా నుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవడానికి ఇండియా యత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

అమెరికా ఆహ్వానంపై రేపు వాషింగ్టన్ వెళుతున్న ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అక్కడినుండి ఒట్టావా వెళతారు.

20 లక్షల టన్నుల గోధుమ సరఫరా చేయవలసినదిగా ఈవరకే కెనడాను అభ్యర్థించినట్లు తెలుస్తున్నది. దానిలో అధిక భాగానికి రూపాయలలోనే విలువ చెల్లించవలసి ఉంటుంది.

పి. యల్. 480 పథకంక్రింద సుమారు 110 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను సరఫరా చేసుకోవడానికి వీలుగా అమెరికాతో ఒప్పందం కుదుర్చుకోవడానికి శ్రీ సుబ్రహ్మణ్యం యత్నిస్తారు, నాలుగవ ప్రణాళికలో వ్యవసాయ వధకాల అమలుకు అమెరికా ఏ రూపంలో సహాయం అందజేస్తుందనే విషయంపై కూడా ఆయన చర్చలు జరుపుతారు.

కమ్యూనిస్టు ఉద్యమం

(1వ పేజీ తరువాయి)

మైన పోరాటాన్ని సాగించుతూన్న శక్తులనుండి వేరు పడాలి అనేటంత వరకూ కూడ వారు వెడుతున్నారు.

సోవియట్ యూనియన్‌తో రాజకీయంగా నూ నిర్మాణాత్మకంగానూ వేరు పడాలనే విధానం సామ్రాజ్యవాదులకు మాత్రమే లాభకరం "ఆశ్చర్యకు, మొట్టమొదట దానిని ప్రతిపాదించినవారికే గొప్ప హాని చేస్తాయి. నిజానికి వారు ఎవరికి దూరంగా వాలాలనుకుంటున్నారో ఎవరికి వ్యతిరేకంగా ఐక్య కూటాలనుకుంటున్నారు వాస్తవానికి దీని అర్థం, 1957, 1960 ప్రకటనను, విస్మరణ మూసివేయడం మార్క్సిస్ట్-లెనినిస్ట్ పార్టీలలో అత్యధిక భాగంతో వేరు పడాలనుకుంటున్నారన్న మాట. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో ఐక్య కార్యాచరణ కావాలనే జాతీయ విమోచనోద్యమ సైనికులలో అత్యధిక సంఖ్యాకులకు దూరంకావాలనుకుంటున్నారన్నమాట.

సియత్ సామ్ ప్రజలు అమెరికన్ దురాక్రమణ దారులనెదిరించి వీరోచితంగా పోరాడుతున్నారు. సియత్ సామ్ ప్రజలకు అవసరమైన సహాయాన్నంతని సోవియట్ యూనియన్ చేస్తోంది. ఇక ముందుకూడా చేస్తుంది. ఇతర సోదర పార్టీలుకూడా. సియత్ సామ్‌ను ఒంటరుగుస్తూ, సామ్రాజ్యవాద దురాక్రమణ దాడులను అణచడానికి కావలసిన తీవ్రమైన చరలు తీసుకుంటున్నాయి. కాని సోదర పార్టీలు, సోషలిస్టు దేశాలు చలిసి ఐక్యతతోనేసే కృషి మీదనే యీ సమస్యయపు సార్థకత చాలా విధాల ఆధారపడి వుంది.

"దురాక్రమణ దారులకు వ్యతిరేకంగా సంయుక్త కార్యాచరణ కొనసాగించాలనే ప్రతిపాదనలను తోసివుచ్చేవారూ, తిరస్కరించ నిరాకరించేవారూ, సియత్ సామ్ ప్రజల పోరాటానికి ప్రతిబంధకం కలిగించిన వారవుతారు. దురాక్రమణదారుకు తోడ్పడిన వారవుతారు."

నేటి కాలపు విప్లవ శక్తులన్నిటి ప్రయోజనాలు, ఆశయాలు ఒకటే కావడంవల్ల, వాటిమధ్య సహకారాన్ని బలహీనపర్చడానికీ, ప్రపంచ విప్లవ పోరాటరంగాన్ని వేరువేరు దళాలుగా చీలదీయడానికి జరిగే ఏ ప్రయత్నమైనా సరే చిరకాల విఫలం కాకతప్పదు అయినప్పటికీ, యీ కారణంమూలంగా ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను బలహీనపర్చడానికీ, హానాటికి ఎక్కువగా జరుగుతూన్న ప్రయత్నాలను అలక్ష్యం చేయడం పొరపాటు అవుతుంది. 1960 సంవత్సరపు స్టేటుమెంటులో చెప్పబడినట్లు, "మార్క్సిజం-లెనినిజం మూలాల ప్రాతిపదికమీద, ప్రామికవర్గ అంతర్జాతీయత అనే ప్రాతిపదికమీద అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను దృఢనిశ్చయంతో కాపాడటం, యీ ఐక్యతను బలహీనపర్చగల చర్యలను నిరోధించడం అనేవి. జాతీయ స్వాతంత్ర్యంకోసం, ప్రజాస్వామ్యంకోసం, శాంతికోసం, జరిగే పోరాటం విజయవంతంకావడానికీ, సోషలిస్టు విప్లవ కర్తవ్యాలు, సోషలిజాన్ని, కమ్యూనిజాన్ని నిర్మించే పని విజయవంతంగా నేరవేర్చడానికీ చాలా అవసరం."

కమ్యూనిస్టు శ్రేణులు, అన్ని విప్లవ శక్తుల ఐక్యతను నిర్మించడంకోసమే సోవియట్ కమ్యూనిస్టుపార్టీ గట్టిగా నిలబడుతుంది. మార్క్సిజం—లెనినిజం ప్రాతిపదికపై అలాంటి ఐక్యతకోసం ఆ పార్టీ కృషి చేస్తుంది. అంతా చేస్తుంది. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగే ఉమ్మడి పోరాట ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తుంది.

సూత్రాల విషయంలో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ఎన్నడూ ఎలాంటి రాజీలు పడలేదని "ప్రావ్దా" హెచ్చరించింది. "అవకాశవాదానికి, మార్క్సిజం—లెనినిజం లోపించే మహత్తర సూత్రాలను వక్రీకరించేవారికి వ్యతిరేకంగా ఎల్లప్పుడూ పోరాడుతూ రాజీలేని పోరాటాన్నే కొనసాగించి ఏ విధంగా ఎటువంటి పొరపాటూ లేకుండా సమస్యలన్నిటినీ విజయవంతంగా పరిష్కరించే మార్గాన్నే అనుసరిస్తుంది. సమస్త విప్లవ ఆశయ అభివృద్ధికి సహాయపడుతుంది" అని ఆ వ్యాసాన్ని ముగిస్తూ "ప్రావ్దా" పత్రిక రాసింది.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal M.R.E.E. Editor: Gana Sastry.

మాటలకూ చేతలకూ పొంతన లేకపోవడమే నేటి బాధలకు మూలం

రాష్ట్రపతి రాధాకృష్ణన్ అభిభాషణ

న్యూఢిల్లీ డిసెంబర్ 16 (పిటిఐ) నిజమైన మతధర్మాన్ని ఆకళింపు చేసుకొని విద్వేషం పంకుచిత విశ్వాసాలకు అతీతమైన ప్రపంచ నిర్మాణం కోసం దోహదం చేయాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడిక్కడ ఉద్బోధించారు.

చెప్పే మాటలకు చేసే చేతలకు పొంతన లేకుండా ఉండడమే నేడు మానవజాతి పడుతున్న బాధలకు కారణమని ఆయన అన్నారు.

భిన్న వైఖరులు ప్రకోపిస్తున్న ప్రపంచంలో మనకు తోడ్పడగలదేదైనా ఉందా అంటే అది మత మొక్కటేనని రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ నేడిక్కడ అన్నారు.

కేథడ్రల్ చర్చి ప్రార్థనా మందిరాన్ని ప్రారంభిస్తున్న సందర్భంలో రాష్ట్రపతిపై అభిప్రాయం వెల్లడించారు.

విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలు బాగా వృద్ధిచెందిన నేటియుగంలో మనముందు ఉన్న మార్గాలు రెండు విజ్ఞానాన్ని డబ్బు సంపాదనకు, యుద్ధాలు గెలువడానికి ఉపయోగించడమా లేక, ఆరోగ్యాన్ని, సర్వజన సంక్షేమాన్ని సాధించడమా ఏ మార్గం అనుసరించడం అని రాష్ట్రపతి ప్రశ్నించారు. చర్చి హాలు నిర్మించడానికి అన్ని మతాల వారు ముందుకు వచ్చారని తెలిసి సంతోషించానని కూడా ఆయన అన్నారు. విభేదాలు విస్మరించి అంతా పరమేశ్వరుని సంతతి అన్న సత్యాన్ని గుర్తించాలని ఆయన ఉద్బోధించారు. మతాన్ని లౌకికానికి హృదయంగా మలచుకోవాలని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

బస్సు ప్రమాదంలో 14 మంది మృతి

రంగూన్, డిసెంబరు 16 (పిటిఐ) పాన్ రాష్ట్ర) ఉత్తర ప్రాంతంలోని లాపియోనుండి నమీఖన్‌కు ప్రయాణీకులను తీసుకొని వెళ్లుతున్న ఒక ప్యాసింజరు బస్సు పడిపోయిన ప్రమాదంలో 14 మంది మృతిచెందారు, వారిలో ఇద్దరు స్త్రీలు, ఇద్దరు పిల్లలువున్నారు. గత సోమవారంనాడు ఈ బస్సు కొండ మార్గంగా వెళ్తుతున్న సమయంలో క్రిందికి పడిపోయినట్టు నేడు ఇక్కడికి వార్తఅందింది. డ్రైవరుతో సహా మరో 18మంది గాయపడ్డట్టు వార్త తెలిసింది.

ఆకాశవాణి — శనివారం 18-12-1965

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ 6-30వందేమాతరం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని (విజయవాడనుండి కేంద్రం) 6-55 మాతృముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి కేంద్రం) 7-30 వేణువు: నిలయవిద్వాంసుడు 7-45 సుగంధగీత్ సుశీలా వ్యాపారి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 సంకీర్తన 8-30 విజయవాడ వరకు 9-00 ప్రసార సమాప్తి.

11-45 ఉన్నత పాఠశాలలకు(ఉర్దూ) 12-05 ప్రసార సమాప్తి

మ 12-30 కార్మికులకార్యక్రమము 1-00 తరుణభారతి (విజయవాడ నుండి కేంద్రం) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 సుగం సంగీత్ : సుశీలా వ్యాపారి 2-10 ఉర్దూలో వార్తలు 2-30 చహల్ పహల్ ఉర్దూలో కార్యక్రమము 3-00 కన్నడశ్రోతలకు 3-15 మరాటీ శ్రోతలకు 3-30 బాలానందం 4-00 ప్రసార సమాప్తి.

సా 6-30 స్థానిక ప్రకటనలు 6-35 విజయవాడ వరకు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష ధరలు 7-30 హైదరాబాద్ వి వరకు 8-45 సారంగి: నిలయవిద్వాంసుడు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 నేటి భావన, జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

285.6 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా 5-30 నుండి రా 9-30 వరకు

69.42 మీ 3255 కిలోసై (హైదరాబాదు మాత్రమే) ఉ 6-30 హైదరాబాదు వరకు ప్రసార సమాప్తి.

08.12 మీ (4990 కిలోసై) 8-00 హైదరాబాదు వరకు 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై) (హైదరాబాదు మాత్రమే)

మ 11-45 ఎమ్. ఎల్. ప్రపుల్ల 12-05 ప్రసార సమాప్తి.

12-30 హైదరాబాద్ వరకు 2-00 వేణువు: నిలయవిద్వాంసుడు 2-10 సంగీత రూపకములమండి పాటలు 2-30 ఇ. నాగరాజు 3-30 హైదరాబాదు వరకు 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా 6-30 హైదరాబాదు వరకు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వరకు 7-30 రేడియో సంగీత్ సమ్మేళన్ 8-55 హైదరాబాద్ వరకు 9-30 హైదరాబాదు వరకు 11-05 నేటిభావన, జనగణ మన. ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ 6-30 వందేమాతరం, సుప్రభాతం, ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని. శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం 6-55 మాతృముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ దేశభక్తి పాటలు 7-30 పాలవెల్లి పిల్లల కార్యక్రమం 7-45 లోకా సత్యవతి: వీణ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 రామవతపు సుబ్బారావు వీణ 9-00 ప్రసారసమాప్తి.

మ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదునుండి కేంద్రం) 1-00 తరుణభారతి యువజనులకార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 పద్యపఠనము 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం 6-30 వ్యావసాయిక విషయాలు (హైదరాబాద్ నుండి కేంద్రం) 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష (హైదరాబాద్ నుండి కేంద్రం) 7-30 రేడియో సంగీత్ సమ్మేళన్ చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్లై 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 విరామ సంగీతం 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 వాతావరణ సూచన జనగణమన. ప్రసార సమాప్తి.

ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈనెల 11వ తేదీన రామచంద్రాపురం [illegible] సందర్శించిన సందర్భంలో కర్మాగార నిర్మాణం, అప్రెంటిస్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మహాపాత్ర ఆయనకు పూలమాల వేసినప్పటి దృశ్యం

మన సైన్యాల ఎదురు కాల్పులలో ముగ్గురు పాక్ సైనికుల మృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (పిటిఐ) (యు.ఎన్.ఐ)

జమ్మూ కాశ్మీర్‌లోని కేరాన్, టిత్వాల్, పూంచ్, మెంధార్ సెక్టార్‌లలో మన స్థావరాలపై పాకిస్తాన్ సైనికులు డిసెంబర్ 13, 14 తేదీలలో కాల్పులు జరిపారు.

టిత్వాల్ సెక్టార్‌లో డిసెంబర్ 12వ తేదీన మామూలు గస్తీచర్యలు జరుపుతున్న మన గస్తీదళం తిరుగు కాల్పులు జరుపగా ముగ్గురు పాకిస్తాన్ సైనికులు మరణించారు.

జమ్మూ, కాశ్మీర్‌లోని నౌషేరా, అఖ్నూర్ సెక్టార్లపై పాకిస్తాన్ సాబర్ ఎఫ్-86 విమానాలు ఎగరాయి. ఈ రెండు సెక్టార్లలోనూ డిసెంబర్ 14వ తేదీనే గగనసీమోల్లంఘనం జరిగింది. రెండు సెక్టార్లలోనూ నాలుగు, నాలుగు విమానాలు ఎగిరాయి.

అదే రోజున జరిగిన భారతీయ దళాలతోనున్న మన స్థావరాలపై పాకిస్తాన్ గగనతల పరిశీలన విమానమొకటి ఎగిరింది. ఐక్యరాజ్యసమితి పరిశీలకులకు ఈ ఉల్లంఘనలవట్ల ఫిర్యాదు చేయడం జరిగింది.

ఇదివరకులాగే, డిసెంబరు 13, 14 తేదీలలో లాహోర్ సెక్టార్‌లోని మన స్థావరాలు అనేకంపై పాకిస్తాన్ సైనికులు కాల్పులు కొనసాగించారు. ఖాసిన్, డోగ్రాయ్, బుర్జీ, ఫిరోజ్‌పూర్ ముఖ్యస్థావరాలు. మామ్‌దోట్, జలాలాబాద్, చేమ్‌కరన్, ఖాసిన్ వాలా ఫజిల్కా ప్రాంతాలపై ఈ విధంగా కాల్పులు జరిపారు.

రాజస్థాన్ రంగంలో, మయాఖలార్‌కు వాయువ్యంగా నున్న మన స్థావరాలపై డిసెంబరు 13వ తేదీన పాకిస్తాన్ పదాతి దళాలు కాల్పులు జరిపాయి. గార్బ్రాపోడ్‌కు వాయువ్య దిశలో డిసెంబరు 14వ తేదీన పాక్ సైనికులు కందకాలు త్రవ్వడం కూడా కన్పించింది.

అస్సాం సరిహద్దులోని కచింగంజ్‌కు సమీపంలోనున్న గోవిందపూర్ గ్రామంపై తూర్పుపాకిస్తాన్ రైఫిల్ దళాలు నేడు చెదురుమదురుగా కాల్పులు కొనసాగించాయని కరీంగంజ్‌కు చేరినవార్తలు తెలియ చేస్తున్నాయి.

భారతభూభాగంలోని గోవిందపూర్ గ్రామానికి చెందిన వరి పంటను కోసుకొని పోవడానికి తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాల సహాయంతో పాక్ దుండగులు మన మూడురోజులుగా ఎన్నో ప్రయత్నాలుచేశారు. మన సరిహద్దు రక్షణ దళాలు ఈ దుండగుల ప్రయత్నాలన్నిటిని వమ్ముచేశాయి.

ప్రస్తుతం లాతితిల్లా దుమాబారి ప్రాంతం ప్రశాంతంగానే ఉందని ఈ వార్తాల వల్ల తెలిసింది.

అస్సాం-తూర్పుపాకిస్తాన్ సరిహద్దులోని కాచార్ జిల్లాలో గోవిందపూర్ ప్రాంతంలో నున్న మన సరిహద్దు రక్షణ దళాలకూ తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలకూ మధ్య జరిగిన సంఘర్షణలో ఒక పాక్ రైఫిల్ పోలీసు మరణించాడు. మన పక్షంవారికేమీ నష్టంకలగలేదు.

సూర్యు-పాకిస్తాన్ సరిహద్దులో సత్రసాల్ ప్రాంతంలో నిన్న సాయంకాలం 6 గంటలనుండి దాదాపు అరుగంటల పాటు పాక్ సైనికులు పెద్ద యెత్తున కాల్పులు జరిపారు. నేటి సాయంకాలం వరకు కూడా ఈ కాల్పులు చెదురుమదురుగా కొన సాగుతూనే ఉన్నాయని ఇక్కడికి చేరిన అధికారిక సమాచారాన్ని బట్టి తెలుస్తుంది.

నిన్న అస్సాంనుంచి మన సైనికులు తరిమివేసిన 77 మంది పాక్ దుండగులు పాకిస్తాన్‌లో ప్రవేశించకుండా కూడా పాకిస్తాన్ సైనికులు అటకాయించారు. ఈ దుండగులు సత్రసాల సరిహద్దులో ఎవరికిచెందని భూభాగంలో ఇప్పుడు ఉన్నారు.

కచార్ జిల్లాలోని గోవిందపూర్ గ్రామంలోని ముజాహిద్‌లని అనుమానించదగిన ఇద్దరు దుండగులు నేటితెల్లవారుజామున ప్రవేశించినట్లు మరొక వార్తద్వారా తెలిసింది.

కేంద్ర పరిపాలనా సంస్కరణల కమిషన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (యు. ఎన్. ఐ)

ఉన్నత స్థాయి పరిపాలనా సంస్కరణల కమిషన్ సభ్యుల నియామకంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతీసుకొన్నట్టు తెలుస్తోంది.

శ్రీ మొరార్జీ దేశాయి కాబినెట్‌లో మరో 4మంది సభ్యులు ఉంటారు. శ్రీ కె. హనుమంతయ్య, శ్రీ హెచ్. మధూర్: శ్రీ హెచ్. వి. కామత్, శ్రీ జి. ఎస్. పాఠక్ సభ్యులుగా నియమించబడవచ్చునని తెలుస్తోంది. కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వి. శంకర్ ఈ కమిషన్ కార్యదర్శిగా ఉంటారు.

ప్రసుత్వ ఉద్యోగినిగాని, పారిశ్రామిక వేత్తనుగాని కమిషన్‌లో సభ్యుడుగానియమించటానికి శ్రీ దేశాయి అంగీకరించలేదు.

కేంద్ర సచివాలయం, కేంద్రమంత్రిత్వ శాఖల, కార్యకలాపాలను పరిశీలించి, ఈ కమిషన్ అవసరమైన సంస్కరణలను సూచిస్తుంది. వచ్చే అక్టోబర్‌లోగా కమిషన్ నివేదిక తయారై ఉండాలని శ్రీ మొరార్జీ అభిప్రాయం.

ప్రభుత్వ రంగంలో చిన్న ట్రాక్టర్ల ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (పి.టి.ఐ)

చెకోస్లోవేకియా సహకారంతో దేశంలో చిన్న ట్రాక్టర్లను తయారు చేసే ఫ్యాక్టరీని నెలకొల్పాలని యోచిస్తున్నట్టు కేంద్ర ఉపమంత్రి శ్రీ పాటిల్ పార్లమెంటులో రోజున ఒక ప్రకటనలో చెప్పడించారు. ఈ ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలో నెలకొల్పడం జరుగుతుంది.

దక్షిణాఫ్రికాపై ఆంక్షలు

జనరల్ అసెంబ్లీ తీర్మానం

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 16 (రాయిటర్)

దక్షిణాఫ్రికాపై సార్వత్రికంగా ఆంక్షలు విధించాలని జనరల్ అసెంబ్లీ నిన్న భద్రతామండలికి సిఫార్సు చేసింది.

దక్షిణాఫ్రికా విధానం అంతర్జాతీయ శాంతికి భంగకరమని జనరల్ అసెంబ్లీ ఖండించింది.

జీడికల్ - అనంతారం బస్ సర్వీసు నేడే ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 16

రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ జీడికల్ - అనంతారం మధ్య రేపటినుండి కొత్తగా ఒక బస్సు సర్వీసును ప్రవేశపెడుతున్నది.

రొడీషియా సమస్య పరిష్కారానికి వ్యవధికై విల్సన్ అభ్యర్థన

ఐక్యరాజ్య సమితి, న్యూయార్క్, డిసెంబర్ 16 (రాయిటర్)

రొడీషియాలో ఉత్పన్నమైన ప్రమాదకర పరిస్థితిని తొలగించడానికి బ్రిటన్‌కు కొంతవ్యవధిని ఇవ్వాలని, బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ నేడు ఐక్యరాజ్యసమితిలో విజ్ఞప్తిచేశారు.

ప్రపంచసంస్థయైన సమితిలో ఆయన చేసిన ప్రథమఉపన్యాసంలో, రొడీషియాలో ఈ నెల 11న స్వాతంత్ర్యాన్ని వాస్తగతం చేసుకొన్న అల్పసంఖ్యాకులైన శ్వేతజాతి ప్రజల పరిపాలనను అణచివేయవలసిన బాధ్యతను నిర్వర్తించడానికి బ్రిటన్ వెనుకాడదని ప్రధాని విల్సన్ వాగ్దానం చేశారు.

రొడీషియాలో శ్వేతజాతీయుల తిరుగుబాటును అణచివేసే విషయంలో బ్రిటిష్ ప్రభుత్వానికి, ఆఫ్రికా విమర్శకులకు మధ్య అభిప్రాయభేదంలేదని, ఈ సందర్భంలో అమలుపరచవలసిన పద్ధతుల సందర్భంలో మాత్రమే భిన్నాభిప్రాయాలు ఉన్నాయని బ్రిటిష్ ప్రధాని విల్సన్ చెప్పారు.

బ్రిటిష్ ప్రధాని ప్రారంభంలోచేసిన ప్రసంగంలో రొడీషియాలో ఉత్పన్నమైన "బాధాకరమైన సవాల్"ను బ్రిటన్, ఆఫ్రికా, యావత్ప్రపంచం యెదుర్కొనవలసి వచ్చిందని పేర్కొన్నారు. కాని ఆయనచేసిన ఉపన్యాసంలో పరిశీలించిన భాగంలో మాత్రమే ఈ సమస్యను సంపూర్ణంగా సమీక్షించేసారు.

సమితి సమస్యలను గురించి బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ ప్రస్తావిస్తూ ఈ అంతర్జాతీయ సంస్థను సైనికంగా ఎక్కువ శక్తివంతంగాను, పటిష్టంగాను రూపొందించడానికి గల అవరోధాలను తొలగించాలని ఆయన సూచించారు.

ఆర్థిక సమస్యలను గురించి బ్రిటిష్ ప్రధాని ప్రస్తావిస్తూ స్వేచ్ఛాయుతమైన అంతర్జాతీయ వాణిజ్యం కొనసాగించే సందర్భంలో తలపెట్టిన టారిఫ్ చర్చలు మందకొడిగా సాగుతున్నందువల్ల అందరికీ ఆందోళన కలిగిస్తుందని చెప్పారు. అంతర్జాతీయ ద్రవ్యపు చెల్లింపుల సందర్భంలో ఆధునికమైన విస్తృతమైన విధానాన్ని రూపొందించని పక్షంలో పట్టు సడలిపోయే ప్రమాదం వస్తుందని ఆయన హెచ్చరించారు.

వర్ధమాన దేశాలకు చెందిన ప్రధానమైన ఉత్పత్తులకు స్థిరమైన, ప్రయోజనాత్మకమైన ధరలు నిర్ణయించడం కుదిరితే అవసరమని విల్సన్ వక్కాణించారు. పెద్ద పరిశ్రమల అభివృద్ధి మైనా అయినా విస్తరణకు పట్టుపడి వ్యాప్తికి లోనించడానికి ఉపయోగించాలని ఆయన చెప్పారు.

"1966 సంవత్సరంలోపే నా ఆ

ఎరువులకర్మాగారాల స్థాపనకోసం ఏటా 15 కోట్ల ప్రత్యేకింపు

ప్రధానికి సమర్పించిన నివేదికలో ఆహార మంత్రిత్వశాఖ సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (యు.ఎన్.ఐ)

విదేశీ మారక ద్రవ్యంలో ప్రతియేటా 15 నుండి 20 కోట్లు ఎరువుల కర్మాగారాల నిర్మాణానికి ప్రత్యేకించాలని కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ సూచించింది.

నాలుగవ ప్రణాళికలో 10 లక్షల టన్నుల నత్రజని ఉత్పత్తిచేయగల కర్మాగారాన్ని నిర్మించాలని కూడా ఆహార మంత్రిత్వశాఖ సూచించింది.

ఆహార మంత్రిత్వశాఖ ప్రధానికి సమర్పించిన నివేదికలో 2 లక్షల టన్నుల నత్రజని కర్మాగారం నిర్మించడానికి 15 కోట్ల విదేశీమారక ద్రవ్యం కావాలని పేర్కొన్నది.

2 లక్షల టన్నుల నత్రజని విలువ 26 కోట్ల రూపాయలవుతుంది. ఈ నత్రజని 78 కోట్ల నుండి 80 కోట్ల విలువకల అదనపు ఆహారధాన్యాలు ఉత్పత్తి కాగలుగుతాయి.

అంటే 15 కోట్ల రూపాయిల విదేశీ మారక ద్రవ్యంతో 80 కోట్లమేరకు ఆహారోత్పత్తిలో అభివృద్ధిసాధించవచ్చు.

10లక్షల టన్నులనత్రజని ఉత్పత్తిచేసే కర్మాగారాన్ని ఆర్డరుచేయడానికి అయిదేళ్ళకు 75 కోట్లు కావలసి ఉంటుందన్న మాట.

ఈ మేరకు విదేశీమారక ద్రవ్యం సమకూరనట్లయితే అందుబాటులోగల విదేశీ పరపతిద్వారా సాధనసామగ్రి సంపాదించడానికి యత్నించాలని ఆహార శాఖ అభిప్రాయపడింది.

అనిర్దిష్టమైన విదేశీ సహాయమూ, తోడ్పాటులోస్థం అదేవనిగా అన్వేషిస్తూ ఉండటంవల్ల ఉత్పత్తి కార్యక్రమం అస్థిరంగా ఉంటున్నది.

ఎరువుల కర్మాగారం స్థాపనకోసం ప్రపంచ బ్యాంకు కోరినప్పటికీ వాయిదా పద్ధతిపై లభించే అవకాశాలుఉంటాయి. ఏడేళ్ళ వాయిదాలమీద 7 శాతం వడ్డీ చొప్పున చెల్లించినప్పటికీ ఏటా 3 కోట్లు చెల్లించవలసి ఉంటుంది. అంటే అపారంగా 70 నుండి 80 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని మిగల్చడానికిఏడేళ్ళ దాకా ఏటా 3 కోట్లు చెల్లిస్తూ ఉండాలన్నమాట.

అయూబ్ తిరుగు ప్రయాణం

(1వ పేజీ తరువాయి)

బయల్దేరారని పి.టి.ఐ ప్రత్యేక విలేకరి శ్రీ రాఘవన్ వ్రాస్తున్నారు.

జాన్సన్, అయూబ్ ఖాన్లు వియత్నాముపైన, కమ్యూనిస్టు చైనాతో పాకిస్తాన్ సంబంధాలపైన సరళ ప్రధాన విభేదాలపైన అంగీకారానికి రాలేకపోయారని బుధవారంనాడు వెలువరచిన సంయుక్త ప్రకటన స్పష్టం చేసిందని ఆయన వ్యాఖ్యానించారు.

చర్చలు సాధించిన ఏకైక ఫలితం వాషింగ్టన్-రావల్పిండిమధ్య సంబంధాల పునరుద్ధరణ వివిధ సమస్యలపై ఒకరి అభిప్రాయాలను మరొకరు అవగాహన చేసుకోవడానికి మాత్రమే ఈ చర్చలు తోడ్పడినాయని చెప్పవచ్చును.

ఆ అవగాహనకూడా అయూబ్ ఖాన్ పాకిస్తాన్‌కు తిరిగివచ్చిన తరువాత గైకొనే చర్యలపై ఆధారపడిఉంటుంటుంది.

సంయుక్త ప్రకటనలో కాశ్మీరుప్రస్తావనలేదు. భద్రతామండలి తీర్మానాలకు అమెరికా సమర్థన విషయంమాత్రమే అందులో వుంది.

రాజస్థాన్ తపాలా ఉద్యోగులకు కేంద్ర మంత్రి అభినందనలు

భిల్వారా, డిసెంబర్ 16

ఇటీవల భారత పాకిస్తాన్ దేశాల మధ్య సంఘర్షణ వచ్చిన సమయంలో రాజస్థాన్‌లో తంతి, తపాలా శాఖ ఉద్యోగులు "పూర్వ ధైర్య సాహసాలు స్థిరసంకల్పం, జాతీయభావం విద్యుత్ ధర్మ నిర్వహణపట్ల దీక్షాభావం ప్రదర్శించినందుకు భారతప్రభుత్వ కమ్యూనికేషన్లశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు. నిన్న ఇక్కడ జరిగిన రాజస్థాన్ మండల తంతి, తపాలా శాఖ ఉద్యోగుల 9వ సంయుక్త వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్రమంత్రి శ్రీ సిన్హా,మనకు పాకిస్తాన్‌తో సంఘర్షణ వచ్చిన విపత్కర తరుణంలో తంతి తపాలాశాఖ ఉద్యోగులు అత్యుత్తమంగా విధులు నిర్వహించి మంచిపేరు సంపాదించుకొన్నారని, వారికీర్తి ప్రతిష్టలను శాశ్వతంగా నిలబెట్టుకోగలరని తాము ఆశిస్తున్నామని అన్నారు.

ఆధునిక స్వయంపాకరణములు అమరిస్తూ మీ కాలాన్ని, కష్టాన్నీ ఆదా చేసుకోవడమే మీ ఇంటిని అందంగా వుంచుకోండి. కంటికింపైన మనోహరం, నున్నటి మెరుగు కలిగివున్న ఈ పనికరాలు అందరికీ అందుబాటైన రకంగా లభ్యంకాగలవు.

సినిమా డైరీ

దిల్ షాద్	- ఇల్ జబ్ ఫూల్ ఖిలే
దీపక్	- ఆడబ్రతుకు
సాగర్	- సతీసక్కుబాయి
ప్యారజైక్	- గుమ్‌నామ్
కమల్	- శ్రీసింహాచలక్షేత్ర మహిమ
ప్యారెలాల్	- దారిదీప్
లిబర్టీ	- ఏప్రిల్ ఫూల్
రాయల్	- గంగాజమున
బసంత్	- వక్త్
అజంతా	- వక్త్
నవరంగ్	- గుమ్‌నామ్